
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పల్నాడు జిల్లా వార్తలు

5

గురువారం 5 జూన్ 2025

ఉష్ణోగ్రత (అంచనా) 5-6-2025	గరిష్టం	కనిష్టం
గుంటూరు	39	27
తెనాలి	39	29
నరసరావుపేట	39	26
బాపట్ల	39	29
రెంటచింతల	39	28
చీరాల	39	29

యోగాతో క్రమశిక్షణ

- మానసిక ఉల్లాసమన్న కలెక్టర్ అరుణ్‌బాబు
- అనుపులో 2 వేల మందితో యోగాంధ్ర




యోగాసనంలో కలెక్టర్ అరుణ్‌బాబు

మాచర్ల రూరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): యోగాతో క్రమశిక్షణ అలవడుతుందని కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. యోగాంధ్ర-2025 కార్యక్రమం బుధవారం మండలంలోని అనుపు వద్ద జరిగింది. సుమారు 2 వేల మంది హాజరై ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా అంటే మనతో మనం గడపడమన్నారు. ఒత్తిడి దూరమై మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. పట్టణానికి చెందిన మెట్టు గోవిందరెడ్డి 200 యోగా మ్యాట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్వో మురళి, ఆర్కియాలజీ క్యూరేటర్ కమల్‌హాసన్, పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ ప్రసన్నలక్ష్మి, డివిజన్ మేనేజర్ చైతన్య, ఆర్డీవో మురళీకృష్ణ, వైద్యాధికారి డాక్టర్ రవి, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, ఈఈ రమేష్, ఆర్అండ్‌బీ ఎస్ఈ రాజానాయక్, డ్వామా పీడీ సిద్ద లింగమూర్తి, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి, ట్రాన్స్‌కో అధికారి సంజీవ్‌కుమార్, డీఎఫ్‌వో శ్రీధర్‌రావు, డీఎల్‌డీవో గ్రబునాయక్, హౌసింగ్ ఈఈ రవీంద్ర, డీపీవో నాగేశ్వరనాయక్, పర్యాటక అధికారి నాయుడమ్మ, మత్స్యశాఖ అధికారి సంజీవరావు, డీసీవో వెంకటరమణ, ఏపీఎంఐపీ ఆంజనేయులు, డిప్యూటీ మేనేజర్ శివారెడ్డి, గ్రౌండ్ వాటర్ అధికారి శ్రీనివాసరావు, కమిషనర్ వేణుబాబు, తహసీల్దార్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



యోగాసనాలు వేస్తున్న అధికారులు



- సాగర్‌లో నీటి నిల్వ

జల.. జలాశయాలు

- రుతుపవనాల విస్తరణతో వర్షాలు
- కృష్ణమ్మకు పోటెత్తుతున్న వరద ప్రవాహం
- ప్రాజెక్టుల్లో ఆశాజనకంగా నీటి నిల్వలు
- గత ఏడాది కంటే 80.02 టీఎంసీలు అధికం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

రుతు పవనాలు విస్తరణతో కృష్ణానది పరివాహక ప్రాంతంలో వర్షాలు కురుస్తున్నాయి. జలాశయాల్లో నీటి నిల్వలు ఆశాజనకంగా ఉన్నాయి. అల్మట్టి, తుంగభద్ర, జూరాల ప్రాజెక్టులకు వరద ప్రవాహం పోటెత్తుతోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా జూన్ ప్రారంభంలోనే జలాశయాలకు నీటి ప్రవాహం వస్తోంది. అల్మట్టి నుంచి శ్రీశైలం ఎగువ ప్రాజెక్టుల వరకు పూర్తిస్థాయి నీటి నిల్వ 271.83 టీఎంసీలు కాగా ప్రస్తుతం 107.55 నిల్వ ఉంది. అల్మట్టికి 17,760, తుంగభద్రకు 8,222, జూరాలకు 18,867, శ్రీశైలానికి 17,759, సాగర్‌కు 4,377 కూసెక్కుల వరద ప్రవాహం ఉంది. కృష్ణానది పరివాహక ప్రాంతంలో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో ఈ నెలాఖరుకు

జలాశయాల్లో నీటి నిల్వల వివరాలు...

జలాశయం	పూర్తి స్థాయి నిల్వ	గతేడాది నిల్వ	ప్రస్తుత నిల్వ
అల్మట్టి	123.08	22.37	54.23
నారాయణపూర్	33.31	19.30	24.45
జూరాల	9.66	3.75	8.43
తుంగభద్ర	105.78	3.37	20.44
శ్రీశైలం	215.81	32.29	53.75
నాగార్జున సాగర్	312.05	122.69	134.75

ప్రాజెక్టుల్లోకి సమృద్ధిగా వరద నీరు వస్తుందని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గత ఏడాది జూలై నెలాఖరుకల్లా శ్రీశైలం ఎగువ ప్రాజెక్టులు నిండాయి. అదే పరిస్థితులు ఈ ఏడాది నెలకొంటాయని జలవనరుల శాఖ అంచనా వేస్తోంది. మొత్తంమీద సాగర్ ఆయకట్టులో ఈ ఏడాది కూడా సాగుకు నీరు వస్తుందని రైతులు ఆశిస్తున్నారు.

రేపటి నుంచి మెగా డీఎస్సీ

- ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- ఉమ్మడి జిల్లాలో 14 కేంద్రాలు ఏర్పాటు

నరసరావుపేట టౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ-2025 నిర్వహణకు విద్యాశాఖ అధికారులు సర్వం సిద్ధం చేశా రు. శుక్రవారం నుంచి నిర్దేశించిన సబ్జెక్టుల వారీగా ఆన్‌లైన్‌లో పరీక్షలు జరగనున్నాయి. ఇందుకోసం పల్నాడు జిల్లావ్యాప్తంగా ఐదు కేంద్రాలు ఏర్పాటు చేయగా 11107 మంది అభ్యర్థులు హాజరవుతారని డీఈవో చంద్రకళ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఈ నెల 30 వర కు విడతల వారీగా పరీక్షలు జరగనున్నాయి. ఫ్లయింగ్ స్క్వాడ్ లతో పాటు అభ్యర్థుల కోసం హెల్ప్‌లైన్ డెస్కులు (9963192487,9703157209), కేంద్రాల వద్ద డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు నిర్దేశించిన సమయాల్లో కేంద్రాలకు రావాలని, ఒక్క నిమిషం ఆలస్యమైన కేంద్రాల్లోకి అనుమతించమని డీఈవో స్పష్టం చేశారు.

ఆర్టీఈ అడ్మిషన్లు.. 1,689

- విద్యా హక్కు చట్టంలో విద్యార్థుల ఎంపిక
- 7 కల్లా ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రవేశాలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యా హక్కు చట్టాన్ని(ఆర్టీఈ) కఠినంగా అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. విద్యా హక్కు చట్టాన్ని వైసీపీ నిర్వీర్యం చేయగా కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి అమలు చేస్తోంది. ఒకటో తరగతిలో చేరే పేదల నుంచి దరఖాస్తులను స్వీకరించి లాటరీ పద్ధతిలో విద్యార్థులను విద్యాశాఖ ఎంపిక చేసింది. పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల పరిధిలో 1,689 విద్యార్థులు ఆయా పాఠశాలల్లో అడ్మిషన్లకు ఆమోదం తెలిపింది. ఎంపికలో అనాథ పిల్లలు, దివ్యాంగులు, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ, అగ్రకులాల్లో పేదలకు ప్రాధాన్యం ఇచ్చింది. గుంటూరు జిల్లాకు సంబంధించి 1,149, పల్నాడులో 298, బాపట్ల జిల్లాలో 242 విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యాశాఖ అధికారులు సమాచారం అందించారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో విద్యార్థులు అడ్మిషన్లు ఈ నెల 7 తేదీ కల్లా పొందాలని సదరు అధికారులు సూచిస్తున్నారు. విద్యా హక్కు చట్టం అమలుకు శ్రీకారం చుట్టి పేదలకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందిస్తుండటంతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చట్టం ప్రకారం 1 నుంచి 8వ తరగతి వరకు ఉచితంగా ఆయా విద్యా సంస్థల్లో విద్యను వారు కొనసాగించవచ్చు. అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజును చెల్లించనున్నది.

రీ సర్వేకు.. చిక్కులు

- కొలిక్కిరాని తొలిదశ.. రెండో విడత ప్రారంభం
- సాంకేతిక సమస్యలతో పనిచేయని రోవర్స్
- సరిపడా సిబ్బంది లేక నత్తనడకన రీ సర్వే
- ముంచుకొస్తున్న గడువు.. 30 శాతమే పూర్తి

ఐదేళ్ల వైసీపీ పాలన వేల సంఖ్యలో భూ సమస్య లను మిగిల్చగా.. వీటి పరిష్కారానికి కూటమి ప్రభుత్వం సమ గ్ర రీసర్వే కు శ్రీకారం చుట్టింది. అయితే ఈ కార్యక్రమానికి రక రకాల చిక్కులు ప్రతిబంధకంగా మారాయి. పైగా తొలి విడత రీ సర్వే జరుగుతుండగా.. అది ఒక కొలిక్కి రాకుండానే రెండో విడత ప్రారంభించింది. రెండో విడతకు గడువు ఈ నెల 6న విధించింది. అయితే సాంకేతిక సమస్యలు, సిబ్బంది కొరత, అందుబాటులో లేని రైతులు తదితర చిక్కులతో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో ఇప్పటికి 30 శాతం కూడా రీ సర్వే పూర్తి కాలేదు. తొలి దశ రీ సర్వేను పూర్తి చేయడానికి ఈ ఏడాది ఫిబ్రవరిని తుది గడువుగా ప్రభుత్వం నిర్దేశించింది. కానీ అది కొలిక్కి రాక ముందే రెండో దశ ప్రారంభించడంతో మొత్తం ప్రక్రియే ప్రహసనాన్ని తలపించే రీతిలో సాగుతుంది.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

భూ సమస్యలను పరిష్కరించి, భూ యజమానులకు ఉపశమనం కలిగించేలా ప్రభుత్వం పక్కా ప్ర ణాళికతో సమగ్ర రీసర్వేకు శ్రీకారం చుట్టింది. తొలి దశ లో మండలానికో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని గతే డాది చివరిలో భూముల ప్రక్షాళనకు ప్రభుత్వం సమా యత్తమైంది. సమగ్ర రీ సర్వేకు క్షేత్రస్థాయిలో ఎదుర వుతున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడంతో రీసర్వే ముందుకు మూడడుగులు.. వెనక్కి ఏడడు గులు అన్న చందాన తయారైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అరకొర సౌకర్యాలు కల్పించి రీ సర్వే ప్రక్రియను గడువులోగా పూర్తి చేయమనే ఆదేశాలు ప్రభుత్వం వైపు నుంచి (మిగతా 6వ పేజీలో)

మొదటి దశకు మరో వారం..

మొదటి విడతలో బాపట్ల జిల్లాలో 62,288 ఎకరాలకు సర్వే పూర్తి చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా చూస్తే ఈ సంఖ్య దాదాపు 1.10 లక్షల ఎకరాలుగా ఉంది. ఇందుకు సంబంధించిన ప్రక్రియ ఇంకా 13ఏ నోటీసులు జారీ చేయడం వరకే వచ్చింది. కాగా తుది జాబితా ఆర్ వోఆర్ ప్రచురణకు మరో వారం రోజులు పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.



వేమూరు : కుచ్చెళ్లపాడు గ్రామంలో రీ సర్వే చేస్తున్న సిబ్బంది (పాత చిత్రం)



ఆన్‌లైన్‌లో వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకున్న ఉపాధ్యాయులు

వెబ్ ఆప్షన్స్.. వెతలు

ఒక్కొక్కరికి గంటన్నర సమయం

- స్కూల్ అసిస్టెంట్ల బదిలీల్లో ఎడతెగని సమస్యలు
- నేటితో ముగియనున్న గడువు.. సమయం పెంచాలని విజ్ఞప్తిలు

గుంటూరు విద్య జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ బదిలీల సమస్యలు రోజుకు జటిలం అవుతున్నాయి. తప్పనిసరిగా(కంపల్సరీ) బదిలీ కావాల్సిన వారు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకునేందుకు ఒక్కో ఉపాధ్యాయుడికి గంట నుంచి 1.30 గంటల వరకు సమయం పడుతున్నది. ఆయా సమస్యలపై ఇప్పటికే విజ్ఞప్తులు చేసినా పరిష్కారం కావడం లేదని ఉపాధ్యాయ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ అసిస్టెంట్ వెబ్ ఆప్షన్స్‌కు గురువారంతో గడువు ముగియనున్నది. ఈ పరిస్థితుల్లో గడువు పెంచాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. పాయింట్స్ సమానమైనప్పుడు సీనియారిటీ ప్రకారం కాకుండా పుట్టిన తేదీ తీసుకోవడం జీవో 22కు విరుద్ధమంటున్నారు. ప్రిఫరెన్షియల్ కేటగిరిలో రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ పెట్టుకున్నవారి ప్లేస్ అరైజింగ్ ఉన్నచోట ఖాళీగా కనిపించడంలేదంటున్నారు. డీఈవో కార్యాలయం విడుదల చేసిన ఖాళీలకు వెబ్ ఆప్షన్స్‌కు ఆన్‌లైన్‌లో ఉన్న ఖాళీలతో వ్యత్యాసం ఉందని ఉపాధ్యాయ సంఘాలు వెల్లడిస్తున్నాయి.

నేడు ఎస్‌జీటీలకు సర్టిఫికెట్ల పరిశీలన

మున్సిపల్, కార్పొరేషన్, జడ్పీ, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేసే సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతుల జాబితాను డీఈవోజీఎన్‌టీబ్లాగ్‌స్పాట్ అనే వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఈవో రేణుక తెలిపారు. సంబంధిత సబ్జెక్టు, మీడియానికి సంబంధించి కార్పొరేషన్‌లో 162, మున్సిపాలిటీలో 40 పోస్టులు ఉన్నాయన్నారు. ఉద్యోగోన్నతుల అర్హతగల ఉపాధ్యాయులకు సర్టిఫికెట్ల పరిశీలన గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు గుంటూరు పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు రావాలని సూచించారు. ప్రభుత్వ యాజమాన్యంలో 50 పోస్టులు, జిల్లా పరిషత్ యాజమాన్యంలో 83 పోస్టులకు అర్హులై సర్టిఫికెట్ల పరిశీలన మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ తదితరులు

నేడు రాజధానిలో వనమహోత్సవం

- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

8


వెంటాడుతున్న.. ప్లాస్టిక్ భూతం

- చర్యలు తీసుకొంటున్నా వదలని ప్లాస్టిక్
- మానవ శరీరాల్లోకి చొచ్చుకొస్తున్న సూక్ష్మ ప్లాస్టిక్ పదార్థాలు
- నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

అమరావతి కేంద్రంగా.. క్వాంటం వ్యాలీ

- రాజధానిలో ఉపాధి అవకాశాలు కోకొల్లలు
- సీఆర్‌డీఏలో 50 ఎకరాల కేటాయింపునకు ఆమోదం

గుంటూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీని ప్రమోట్ చేసి హైదరాబాద్‌ని దేశంలోనే ముఖ్యమైన నగరంగా సీఎం చంద్రబాబు చేశారో అంతకుమించి అమరావతిని మార్చేందుకు ప్రణాళికని రూపొందించారు. ఇందులో భాగంగానే కంప్యూటింగ్‌లో అడ్వాన్స్ అయిన క్వాంటమ్ విధానాన్ని అమరావతిలో ప్రమోట్ చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం 50 ఎకరాల భూమిని ఏపీసీఆర్‌డీఏ (మిగతా 6వ పేజీలో)



క్వాంటం వ్యాలీ టెక్ పార్కు నమూనా

ఆంధ్రజ్యోతి అక్షరమే అండగా.. అభివృద్ధి



గాయత్రీ నగర్‌లో రూ.45 లక్షలతో పూర్తయిన సీసీరోడ్డు



కోట్నాస బజార్‌లో జరుగుతున్న పనులు

వినుకొండలో ముమ్మరంగా పనులపై హర్షం

వినుకొండటౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి అక్షరమే అండగా-పరిష్కారమే అజెండాగా కార్యక్రమం ద్వారా పట్టణంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. జనవరి 28న చేపట్టిన కార్యక్రమంలో స్థానిక గాయత్రినగర్, కోట్నాసబజార్‌లో మాజీ సర్పంచి పఠాన్ ఖాసిమ్‌ఖాన్ వీధిలోని సమస్యలను ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చింది. దీంతో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు 2025 మార్చి 25న సీసీ రోడ్డు, డ్రెయినేజీ కాల్వ పనులకు శంకు స్థాపన చేశారు. మూడు నెలల్లో గాయత్రీనగర్‌లో సుమారు రూ.45లక్షల తో సీసీ రోడ్డు పనులు పూర్తి చేశారు. కోట్నాస బ జార్‌లో రూ.17 లక్షలతో సీసీ రోడ్డుతో పాటు, డ్రెయినేజీ కాల్వ ప నులు శరవేగం గా జరుగుతున్నాయి. గతంలో మురుగునీటితో రాకపోకలకు స్థానికులు తీవ్రంగా ఇబ్బంది పడుతుండేవారు. ఆంధ్రజ్యోతి చేప ట్టిన కార్యక్రమం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులతో మురుగు ముప్పు తప్పిందని ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



రీ సర్వేకు.. చిక్కులు

(5వ పేజీ తరువాయి)

రావడాన్ని ఉద్యోగులు తప్పుబడుతున్నారు. సిబ్బంది కొరత మూడు జిల్లాల్లో ఉన్నప్పటికీ కొత్త జిల్లాలైన బాపట్ల, పల్నాడు జిల్లాలో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంది. దీంతో రీ సర్వే ఆశించినంత వేగంగా సాగడం లేదు. హద్దులు నిర్ణయించడానికి ఉపయోగించే రోవర్స్‌లో దాదాపు సగం సాంకేతిక సమస్యలతో పనిచేయడం లేదు. రోవర్స్‌ను బాపట్ల జిల్లాకు 119 కేటాయిస్తే 68 మాత్రమే పనిచేస్తున్నాయి. సాంకేతిక సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఉద్యోగుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా చూస్తే పని చేయని రోవర్స్ సంఖ్య వంద వరకు ఉండొచ్చని తెలుస్తోంది. రీ సర్వేలో సర్వే విభాగంతో పాటు రెవెన్యూ సిబ్బంది కూడా పాల్గొనాలి. అయితే రెవెన్యూలో అన్ని విభాగాల్లో కలిపి మూడు జిల్లాల పరిధిలో 320 వరకు ఖాళీలు ఉన్నట్లు సమాచారం. రీ సర్వే కార్యాలయాల్లోనూ ఖాళీలుండడం గమనార్హం. గత ప్రభుత్వం తప్పిదాలపై గ్రామసభల్లో వచ్చిన అర్జీల సంఖ్య ఒక్క బాపట్ల జిల్లాలోనే 5,900 వరకు ఉండగా, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చూస్తే ఈ సంఖ్య 14,000కు పైనే ఉంది. వీటి పరిష్కారం యంత్రాంగానికి తలకు మించిన భారంగా మారడంతో రీ సర్వేలో వేగం మందగించింది. రెండో దశ రీ సర్వే అంకాన్ని పూర్తి చేయడానికి ఈ నెల 6న గడువుగా ప్రభుత్వం విధించింది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితిని గమనిస్తే ఇప్పటి వరకు 30 శాతం కూడా రీ సర్వే పనులు పూర్తి కాలేదు. రెండో దశలో బాపట్ల జిల్లాలో 79,000 ఎకరాలకు ఇప్పటి వరకు కేవలం 26,000 ఎకరాల్లోనే పూర్తి చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

అమరావతి కేంద్రంగా.. క్వాంటం వ్యాలీ

(5వ పేజీ తరువాయి)

కేటాయించగా దానిని బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదించారు. దీంతో త్వరలోనే క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు కానుంది. క్వాంటం కంప్యూటింగ్ అనేది ఎంతో అడ్వాన్స్ టెక్నాలజీ. క్వాంటం కంప్యూటర్లు సంప్రదాయ కంప్యూటర్ల కంటే శక్తిమంతంగా గణన చేస్తాయి, కొత్త ఔషధాల అభివృద్ధి, నమూనా రూపొందించడంలో సహకరిస్తాయి. ప్రస్తుతం పరిశోధన, అభివృద్ధి దశలో ఉండగా భవిష్యత్తులో కీలకం కానుండటంతో దానిని అందిపుచ్చుకునేందుకు సీఎం చంద్రబాబు క్వాంటం వ్యాలీని అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అమరావతిలో ఏర్పాటు చేయబోయే క్వాంటం వ్యాలీ అడ్వాన్స్ రీసెర్చ్ ఇన్ క్వాంటం కంప్యూటింగ్, ఏఐ, సైబర్ సెక్యూరిటీలపై ఐఐటీ మద్రాసు, టీసీఎస్, ఐబీఎంతో కలిసి పని చేస్తుంది. తద్వారా అంతర్జాతీయ స్థాయి పరిశోధకులను అనువైన వేదికగా అమరావతి నిలుస్తుంది. అలానే దేశ, విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షిస్తుంది. ఇప్పటికే క్వాంటం వ్యాలీకి సంబంధించిన డీపీఆర్‌ని రూపొందించి నివేదించారు. ఎల్అండ్‌టీ సంస్థ క్వాంటం వ్యాలీ టెక్ పార్కు అభివృద్ధి చేస్తుంది. ఈ నెలలో సదస్సుని అంతర్జాతీయ నిపుణులతో కలిసి నిర్వహించి అభివృద్ధి వ్యూహాత్మక ప్రణాళికలను సిద్ధం చేయనున్నారు.

నంబరు ప్లేట్‌లపై ప్రత్యేక దాడులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గుంటూరు(తూర్పు), జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి దినపత్రిక, గుంటూరు జిల్లా సంచిక నందు ప్రచురించిన "ప్లేట్ ఫిరాయిస్తున్నారు..." అనే శీర్షికపై రవాణాశాఖ అధికారులు స్పందించారు. గుంటూరు నగరంలో పలు ప్రాంతాల్లో హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్‌లపై బుధవారం ప్రత్యేక దాడులు చేపట్టారు. నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించారు. తనిఖీల్లో 573 వాహనాలపై కేసులు నమోదు చేసి రూ. 86,400 జరిమానాలు విధించినట్టు ఉప రవాణా కమిషనర్ సీతారామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తనిఖీలు నిరంతం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

సాగు నీటి వృథాను అరికట్టాలి

- తక్షణమే తూములకు షట్టర్లు ఏర్పాటు చేయాలి
- ఇరిగేషన్ శాఖ ఆస్తులను పరిరక్షించాలి
- నీటి సంఘాలు.. జలవనరుల శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి
- సాగర్ ప్రాజెక్టు కమిటీ సమావేశంలో తీర్మానాలు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు

నరసరావుపేట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : ఖరీఫ్ సీజన్‌లో సాగు నీటి వృథాను అరికట్టాలి. తక్షణమే అవసరమైన చోట తూములకు షట్టర్లు ఏర్పాటు చేయాలని కలెక్టరేట్‌లో బుధవారం ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు అధ్యక్షతన జరిగిన సాగర్ ప్రాజెక్టు కమిటీ సమావేశంలో కాలువలకు సంబంధించిన వివిధ సమస్యలపై సభ్యులు చర్చించారు. కాలువలకు షట్టర్లు లేని కారణంగా గత సీజన్‌లో పెద్దఎత్తున సాగు నీరు వృథా అయిన అంశాన్ని సభ్యులు ప్రస్తావించారు. కాలువల మరమ్మతుల పనులు త్వరతగతిన పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. కొన్ని చోట్ల పనులకు సంబంధించి అంచనా వ్యయం సరిపోవడంలేదని, వ్యయంను పెంచాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అధికారులు, సాగునీటి సంఘాలు, సబ్బంది సమన్వయంతో పని చేసి రైతులకు సాగు నీటి అంశంలో మెరుగైన సేవలు అందించాలన్నారు.

చాలా చోట్ల ఎన్ఎస్‌పీ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రూ కోట్ల విలువైన ఆస్తులను పరిరక్షించేందుకు తక్షణ చర్యలు అధికారులు చేపట్టాలని కోరారు. లింగంగుంట్ల సర్కిల్ పరిధిలో కాలువల ఆధునీకరణ పనులు జరిగాయని, మిగతా ప్రాంతాల్లో కూడా కాలువల ఆధునీకరణ అవసరాన్ని తెలియజేశారు. చివరి భూములకు సక్రమంగా సాగునీరు అందించే దిశగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సాగునీటి విషయంలో తలెత్తె సమస్యలను వెను వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు స్పందిం చాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో పూర్తిస్థాయిలో పంటలకు నీరు అందించేందుకు నీటి సరఫరాపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను కోరారు. సమావేశంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలువలను పాడుబెట్టిందని, కూటమి ప్రభుత్వం కాలువల మరమ్మతులకు రూ. కోట్లలో నిధులు కేటాయించిందని ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఉప్పలపాటి చక్రపాణి మాట్లాడుతూ ప్రతి ఎకరాలకు సాగు నీరు అందించే లక్ష్యంలో సాగునీటి సంఘాలతో కలసి జలవన రుల శాఖ అధికారులు, సిబ్బంది పనిచేయాలని కోరారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కాలువల ఆధునీకకరణ చేపట్టాలని కోరారు. సమావేశంలో లింగంగుంట్ల సర్కిల్ ఎస్ఈ కృష్ణమోహన్, ఒంగోలు ఎస్ఈ వరలక్ష్మి, జలవనరుల శాఖ ఇంజనీర్లు, డీసీల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఆదర్శ రాజకీయవేత్త రెడ్డమ్మ చౌదరి

● సుదీర్ఘ కాలం జీడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా సేవలు ● నేడు శత జయంతి



రెడ్డమ్మ చౌదరి

తెనాలి అర్బన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : ఉన్నత వ్యక్తిత్వం, ఆదర్శ రాజకీయం ఈ రెండిండికి పరస్పరం వ్యతిరేకం. మంచి మనసులు కలిగిన వారు రాజకీయాల్లో ఇమడటం కష్టమంటారు. అందుకు భిన్నంగా రాజకీయాల్లో ఉంటూ ప్రజా సేవ చేసి ఆదర్శంగా నిలిచి ప్రశంసలు అందుకున్న వారు అరుదుగా కనిపిస్తారు. ఈ కోవకు చెందిన వారుగా తెనాలికి చెందిన కన్నెగంటి రెడ్డమ్మ చౌదరి. రాజకీయ నేతగా జీవిత కాలం నిబద్ధతతో పని చేసి రాజకీయాల నుంచి స్వచ్ఛందంగా వైదొలగారు. నిరుద్యోగులు, పేద విద్యార్థులు, క్రీడాకారులకు ఆర్థిక సాయం చేశారు. విద్యాసంస్థలు, ఆలయాలు, ప్రార్థనా మందిరాలకు తోడ్పాటు ఇచ్చారు. రూరల్ మండలం నందివెలుగు గ్రామంలో 1925 జూన్ 5న ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. బ్రిటీష్ ప్రభుత్వంలో జ్యూరీగా పని చేసిన కన్నెగంటి రెడ్డమ్మ చౌదరి మనువడే ఈయన. తాత పేరిటే నామకరణం చేశారు. తండ్రి వల్లభరావు 20 గ్రామాల ప్రజలకు తలలో నాలుకగా ఉండేవారు. ఆయన పెద్ద తండ్రి స్వాతంత్ర్య సమరయోధుడు తామ్రపత్ర గ్రహీత సూర్యనారాయణ. స్వరాజ్యం కోసం ఏడేళ్ల కారాగార జీవనం చేశారు. తాత, పెద్ద నాన్న స్ఫూర్తితో చిన్ననాటి నుంచే ఆదర్శ భావాలు మొగ్గ తొడిగాయి. ఎస్ఎల్‌సి తరువాత రాజకీయ రంగం వైపు అడుగులు వేసిన ఆయన 1962లో గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ అయ్యారు. రెండుసార్లు పదవిలో కొనసాగిన ఆయన రైతు సేవలో సంస్కరణలు ప్రవేశ పెట్టారు. రుణాలను చెక్కుల రూపంలో ఇచ్చే విధానాన్ని తెచ్చారు. పార్టీలకు అతీతంగా పని చేసి రైతుల మన్ననలు పొందారు. రాజకీయాల స్వరూపం మారడాన్ని గ్రహించి స్వచ్ఛందంగా తప్పుకున్నారు. జేఎంజే మహిళ కళాశాల స్థాపనకు కృషి చేయడమే కాకుండా భూరి విరాళం అందించారు. కామినేని ఈశ్వరరావు 1952లో ఒలింపిక్ పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక సాయం అందించారు. తెలుగు భాషపై మమకారం ఉన్న ఆయన మధురావిజయం గ్రంథాన్ని 600 ఏళ్ల తరువాత తెలుగులోకి అనువదింపజేశారు. ఆయన సతీమణి అన్నపూర్ణాదేవి ఎన్నో ఆలయాలకు ఆర్థిక సాయం చేశారు. 10 మంది సంతానం కలిగిన వారంతా ఉన్నత విద్యావంతులే. 2005లో రెడ్డమ్మ చౌదరి, 2011లో అన్నపూర్ణాదేవి పరమపదించారు. వారి ఇద్దరి పేర్లతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి కుమారుడు రామరాయ చౌదరి సేవ చేస్తున్నారు.

ఎన్నారై ముసుగులో అక్రమాలు

● రూ. కోట్లలో అప్పు ఎగవేత ● రావి మురళిపై ఐటీడీపీ అధ్యక్షుడు పిల్లి కోటి ఆరోపణ

చిలకలూరిపేట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేటలో సాయి కార్తీక్ కాంప్లెక్స్ అనే పేరుతో రావి మురళి అనే ఎన్నారై, ఆయన కుటుంబ సభ్యులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని చిలకలూరిపేట నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు పిల్లి కోటి బుధవారం ఆరోపించారు. టీడీపీ సానుభూతిపరులైన అమాయక ప్రజలు, రైతుల వద్ద నుంచి కోట్ల రూపాయలు అప్పులు తీసుకుని తిరిగి ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెడుతున్నారని చెప్పారు. బ్యాంకు రుణ వాయిదాల చెల్లింపునకు అవసరమని 17 మంది వద్ద నుంచి సుమారు రూ. 8 కోట్లు అప్పుతీసుకున్నారని తెలిపారు. తమ కుమారుడు అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడని, మాయమాటలు చెప్పి కుటుంబ సభ్యులు అప్పు తీసుకుని కాంప్లెక్ నిర్మాణంతో పాటు కొన్ని చోట్ల స్థలాలు కొనుగొలు చేశారని వివరించారు. అప్పు ఇచ్చిన వారిని, ఎమ్మెల్యే పుల్లారావును అసభ్యంగా తిడుతూ సామాజిక మాధ్యమాలలో ఎన్నారై మురళి పోస్టింగులు పెట్టారని అన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు ఎటువంటి సంబంధంలేదని వివరించారు. ఎన్నారై మురళి పెట్టిన పోస్టింగులను అనేకమంది ఎన్నారైలు ఖండించిన విషయం చాలామందికి తెలుసునని అన్నారు. న్యాయం కోసం కాంప్లెక్స్ ఎదుట బాధితులు మౌన పోరాటం చేస్తే దానిని కూడా వక్రీకరించారని అన్నారు. ఎన్నారై రావి మురళి ఎక్కడో హైదరాబాదులో కూర్చొని బలవంతంగా అమ్మానాన్నలని బెదిరించి ప్రెస్‌మీ ట్‌లో కూర్చోబెట్టి మాట్లాడటం కాదు, మీకు అప్పిచ్చి మోసపోయిన బాధితులకు న్యాయం చేసి మీ వ్యాపారాలు చేసుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. సానుభూతి కోసం వారి ఆస్తులను కబ్జా చేశారని అసత్య ఆరోపణలు చేశారని అన్నారు. ఆ అవసరం బాధితులకు ఎప్పుడూ లేదని, అప్పు తీసుకున్న మొత్తాలు తిరిగి చెల్లిస్తే చాలని చెప్పారు. ఎన్నారై మురళి వ్యవహారాన్ని రాష్ట్ర మంత్రి లోకేశ్, పోలీసుల దృష్టికి బాధితులు చాలా కాలం క్రిందటే తీసుకెళ్లారని తెలిపారు.

రొంపిచర్లలో హైవేపై రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి

రొంపిచర్ల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రొంపిచర్ల విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి ఒకరు మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి కందుకూరు వెళ్తున్న ఆర్టీసీ సర్వీసు రొంపిచర్ల సమీపంలో హైవే పై ప్రయాణికులను దించటానికి ఆగింది. 22 మంది ప్రయాణికులతో ఈ బస్సు కందుకూరు వెళ్తుంది. రొంపిచర్లలో పలువురు దిగిన తరువాత వెనుక నుంచి వస్తున్న కంటైనర్ లారీ ఈ బస్సును ఢీకుంది. దీంతో బస్సు పక్కకు నిలిపి వేశారు. బస్సు కదలక పోవటంతో అందులోని ప్రయాణికులను అదే డిపోకు చెందిన మరో బస్సులోకి ఎక్కించటానికి ఆర్టీసీ సర్వీసును ఆపారు. ఇంతలో కంటైనర్‌ను వెనుకగా వస్తున్న చెన్నై వెళ్ళే ట్రావెల్ బస్సు ఢీకొంది. దీంతో కంటైనర్ ముందుకు వెళ్ళి అక్కడ బస్సు ఎక్కుతున్న ప్రయాణికుల్లో ఒకరిని ఢీకుంది. బెల్లంకొండ మాధవరావు(40) అక్కడికక్కడే మృతి చెందాడు. టంగుటూరు సమీపంలోని గుడ్లూరు మండలం మిట్టపాలెంకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. కుటుంబంతో సహా మాధవరావు హైదరాబాద్‌లోని బాలానగర్ మండలం బోరబండలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పనుల నిమిత్తం సొంతూరు వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఆర్టీసీ సర్వీసు వెనుక భాగం, కంటైనర్ ముందు భాగం, ట్రావెల్ బస్సు ముందు భాగం దెబ్బతిన్నాయి. ట్రావెల్ బస్సులో 12 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు ప్రమాదంలో అధిక మంది ప్రయాణికులు తృటిలో తప్పించుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరా వుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుని భార్య మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మణికృష్ణ తెలిపారు. సంఘటనా స్థలాన్ని రూరల్ సీఐ రామకృష్ణ పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి కారణమైన బస్సులు, కంటైనర్‌నుస్టేషన్‌కు తరలించారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం బుధవారం నాటికి 511.80 అడుగులు ఉంది. ఇది 134.74 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 4050 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ 450 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 4500 క్యూసెక్కుల నీరు దిగువకు చేస్తున్నారు.

జీడీసీసీ చైర్మన్‌గా మక్కెన నేడు ప్రమాణ స్వీకారం

వినుకొండ, జూన్ 4, (ఆంధ్రజ్యోతి) మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు గురువారం గుంటూరులోని బ్రాడీపేట నందు గల జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కార్యాలయం ఆవరణలో జీడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజుపాలెం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన అద్దంకి - నార్కెట్‌పల్లి రహదారిపై నెమలి పురి గ్రామ సమీపంలో జరిగింది. పోలీసుల వివరాలిలా ఉన్నాయి. బుధవారం నెమలి పురి గ్రామానికి చెందిన కంకణంపాటి నరస య్య(55) కొండమోడు నుంచి మోటర్ సైకిల్‌పై నెమలిపురి వస్తున్నాడు. అదే సమ యంలో హైదరాబాద్ నుంచి ఒంగోలు వెళ్తున్న కారు అతివేగంతో వచ్చి ఢీకొట్టింది. ఈ సంఘటనలో నరసయ్య అక్కక్కడే మృతి చెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ వేణుగోపాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పౌర్ణమికి అరుణాచలానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు

గుంటూరు, జూన్ 4: ఈనెల 11న పౌర్ణమి సందర్భంగా అరుణాచలంలో గిరి ప్రదక్షణకు భక్తుల కోసం ఆర్టీసీ స్పెషల్ హైటెక్ 2+2 పుష్ బ్యాక్ ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించినట్లు గుంటూరు-2 డిపో ఇన్‌చార్జి మేనేజర్ పిచ్చయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి 9 తేదీ రాత్రి 9.15 గంటలకు బయల్దేరి 10వ తేదీన శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం గోల్డెన్‌టెంపుల్ దర్శించుకొని అదే రోజు రాత్రి అక్కడే బస చేసి 11న పౌర్ణమి రోజున అరుణాచలానికి చేరుకుంటుందన్నారు. అదే రోజున అరుణాచలేశ్వరుని దర్శించుకుని సాయంత్రం బయల్దేరి 12వ తేదీన ఉదయం 6.30 గంటలకు గుంటూరు బస్టాండ్‌కు చేరుకుంటుందన్నారు. 96164 సర్వీసుకు ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఒక్కో టిక్కెట్ చార్జి రూ. 2,420 మాత్రమేనని పేర్కొన్నారు. అదనపు సమాచారం కోసం 7382897459, 7382894613 నంబరులో సంప్రదించాలని కోరారు.

ఆర్‌టీఈ ప్రవేశాలను అడ్డుకుంటే గుర్తింపు రద్దు చేయాలి



డీఈవో రేణుకకు వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు జిలాని తదితరులు

గుంటూరు (విద్య) జూన్ 4 (ఆంధ్రజ్యోతి): పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యకు చట్టం ద్వారా వచ్చిన ప్రవేశాలను అడ్డుకునే పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ఏపీ సిటిజన్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ జిలాని విజ్ఞప్తి చేశారు ఈ మేరకు బుధవారం డీఈ ఓ సీవీ రేణుకకు వినతిపత్రం అందజేశారు. అనేక ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఆర్టీఈ ప్రవేశాలను అడ్డుకుంటున్నాయని, ప్రవేశాల కోసం విద్యార్థులతో వచ్చిన తల్లిదండ్రులను చులకన చేసి మాట్లాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు దాదా కరీం, సత్య, సందీప్ బాలకృష్ణ పాల్గొన్నారు

సీఎంను కలిసిన యూపీఎస్సీ ర్యాంకర్ పవన్ కల్యాణ్



సీఎం చంద్రబాబు నాయుడును కలిసిన యూపీఎస్సీ ర్యాంకర్ చల్లా పవన్ కల్యాణ్, చిత్రంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, చల్లా రమేష్ తదితరులు

గుంటూరు సిటీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఈ మధ్య వెల్లడి అయిన యూపీఎస్సీ ఫలితాల్లో 146వ ర్యాంకు సాధించిన చల్లా పవన్ కల్యాణ్ బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిశారు. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అచ్చంపేట మండలం రుద్రవరం గ్రామానికి చెందిన యూపీఎస్సీ ర్యాంకర్ పవన్ కల్యాణ్‌ను సీఎం వద్దకు ప్రత్యేకంగా తీసుకువెళ్లారు. కఠోర శ్రమతో పవన్ కల్యాణ్‌ను ఉన్నత స్థానంలో ఉండేలా ప్రోత్సహించిన తల్లిదండ్రులు చల్లా రమేష్, భువనేశ్వరిని సీఎం ఈ సందర్భంగా అభినందించారు.

సొంతవారిని వెన్నుపోటు పొడిచింది జగనే

● రాక్షసపాలన అంతమై ఏడాది ● మంత్రి అనగాని



యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని మంత్రి అనగానికి అందిస్తున్న మంత్రి నారా లోకేశ్

రేపల్లె, జూన్ 4(ఆంధ్రజ్యోతి): నాటిరాక్షసపాలనపై ప్రజలను చైతన్యవంతం చెయ్యటంలో యువగళం పాదయాత్ర సఫలీకృతమయిందని, రెవెన్యూశాఖామంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలో యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని మంత్రి అనగానికి మంత్రి లోకేశ్ అందించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ ఆనాటి అనుభవాలను కళ్ళకు కట్టినట్లుగా పుస్తక రూపంలో తీసుకురావటాన్ని ఆయన ప్రశంసించారు. ఈరోజుకు అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయ్యిందని గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికి జనం మరిచిపోలేరన్నారు. ప్రజల్లో ఉనికి కోల్పోతున్నామని జగన్‌రెడ్డి కుటిల రాజకీయాలకోసం వెన్నుపోటు దినోత్సవం అంటూ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. సొంత చెల్లికి, తల్లికి వెన్నుపోటు పొడిచిన జగన్‌రెడ్డి చేసిన వెన్నుపోట్లు ఎన్నో ఉన్నాయన్నారు. గుండెపోటు అంటూ బాబాయ్‌ను గొడ్డలిపోటుకు గురిచేసి చిన్నాన్ననే వెన్నుపోటుపొడిచిన మనస్తత్వం జగన్‌దేనన్నారు.

రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా జూన్ 4

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర చరిత్రలోనే 2024 జూన్ 4వ తేదీ ప్రజలు పోరాట దినంగా, సుపరిపాలన సంవత్సరంగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం సరిగ్గా ఇదేరోజు వైసీపీ అవినీతి, అరాచకపాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా నిలిచి కూటమికి ఘన విజయం అందించారని హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 175 స్థానాలకు 164 అసెంబ్లీ, 25కి 21 పార్లమెంట్ సీట్లలో కూటమిని గెలిపించిన తీరు తమపై ప్రజలు నమ్మకానికి ప్రతి రూపంగా పేర్కొన్నారు. నాడు ప్రజలు ఇచ్చిన తీర్పు బలంతోనే సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కష్టపడుతున్నారన్నారు. ఇలాంటి రోజును వైసీపీ వెన్నుపోటు దినంగా పాటించడం వారి దివాలా కోరుతనం, నీచత్వానికి నిదర్శమని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కట్టుబడి పనిచేస్తున్నాయన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, ఇసుక మాఫియా, మద్యం మాఫియా, భూకబ్జాలతో ప్రజలను దోచుకున్నారన్నారు. ఈ ఏడాది సాధించిన విజయాలు కేవలం ఆరంభం మాత్రమేనని, ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలపడానికి కూటమి ప్రభుత్వం కృషి కొనసాగుతూనే ఉంటుందన్నారు.

ఏపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా లింగంశెట్టి

● కమిటీలో మాజీ ఎమ్మెల్యే మస్తాన్‌వలికి చోటు



లింగంశెట్టి ఈశ్వరరావు

గుంటూరు, జూన్4(ఆంధ్రజ్యోతి): ఏపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నేత లింగంశెట్టి ఈశ్వరరావు మరోసారి నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నియామకపు ఉత్తర్వులు విడుదల చేశారు. 1978లో కాంగ్రెస్ అభ్యర్థిగా గుంటూరు -1 ఎమ్మెల్యేగా ఎన్నికైన ఈశ్వరరావు అనంతరం ఏపీసీసీలో, ఏఐసీసీలో పలు పదవులు నిర్వహించారు. కమిటీలో మరో ఆరుగురు నేతలకు చోటు కల్పించారు. ఇందులో జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి, మేరాజోతు సూర్యానాయక్‌లు ఉన్నారు. గతంలో ఏపీసీసీ అధ్యక్షుడిగా రఘువీరారెడ్డి వ్యవహరించిన సమయంలోనూ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా లింగంశెట్టి వ్యవహరించారు. ఈ సందర్భంగా లింగంశెట్టి మాట్లాడుతూ తనను క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి, రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్యంఠాగూర్, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ పాలక్‌వర్మలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు నరసరావుపేటలో 10వేల మందితో యోగాంధ్ర

నరసరావుపేట కల్చరల్, జూన్,4(ఆంధ్రజ్యోతి) యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్స్ నందు 10 వేల మందితో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు బుధవారం తెలిపారు. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమానికి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొంటారని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారాన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెరేడ్ గ్రౌండ్స్ నందు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి మండలం, మున్సిపాలిటీలలో మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

టీడీపీ కార్యకర్తపై వైసీపీ కార్యకర్తల దాడి

వినుకొండటౌన్, జూన్ 4, (ఆంధ్రజ్యోతి) వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న టీడీపీ కార్యకర్తపై వైసీపీకి చెందిన ఇద్దరు దాడిచేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. బాధితుడి బంధువులు తెలిపిన వివరాలు.. బొల్లాపల్లి మండలం పలుకూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త సంపతి కోటేశ్వరరావుపై అదే గ్రామం వైసీపీకి చెందిన బొడ్డు వెంకటేశ్వర్లు, బొడ్డు సత్యంలు మంగళవారం రాత్రి దాడిచేసి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. సమాచారం తెలుసుకున్న బొల్లాపల్లి ఎస్ఐ బాలకృష్ణ గ్రామానికి చేరుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పి, గాయపడిన కోటేశ్వరరావును చికిత్స కోసం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వినుకొండలో చికిత్స పొందుతున్న బాధితునిపై బొల్లాపల్లి మండలం పలుకూరు గ్రామం నుంచి బుధవారం వినుకొండలో జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమానికి వచ్చిన బొడ్డు గోవిందు, బత్తుల చిన్న గోవిందయ్య చికిత్స పొందుతున్న సంపతి కోటేశ్వరరావుపై దాడి చేయడం జరిగింది. వైద్యశాలలోని సీసీ ఫుటేజ్ పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

పర్యావరణ వేత్త జాజికి సీఎంవో నుంచి పిలుపు

కారంపూడి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ప్రకృతి ప్రేమికుడు పర్యావరణవేత్త అయిన కొమెర అంకారావు అలియాస్ జాజికి సీఎం కార్యాలయం నుంచి బుధవారం పిలుపు అందింది. గురువారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి ఉత్సవాల్లో పాల్గొనడానికి అంకారావుకు ఆహ్వానం వచ్చింది.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అచ్చంపేట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ జీ శివకోటిరెడ్డి తెలిపారు. మరమ్మతుల జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

సత్తెనపల్లి రూరల్ జూన్ 4(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఆనెల 5వతేదీ గురువారం ఉదయం 11గంటలకు మండలపరిషత్ కార్యాలయ సమావేశపు హాల్లో జరుగుతుందని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

భోజన ఏజెన్సీలకు ఒక రోజు శిక్షణ

దుర్గి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): దుర్గి విద్యా వనరుల కేంద్రం వద్ద బుధవారం భోజన ఏజెన్సీలకు ఎంఈవో బెంజిమెన్ ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వంట గది పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, మెనూ ప్రకారం భోజనం రుచికరంగా చేయాలని తదితర సూచనలు చేశారు. కార్యక్రమలో ఆర్‌పీలు, భోజన ఏజెన్సీలు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన పీడీ లింగమూర్తి

మాచర్ల రూరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఇనిస్టిట్యూషన్ ప్లాంటేషన్ సిట్టింగ్ ఫీల్డ్ విజిట్‌లో భాగంగా బుధవారం మండలంలోని కంభంపాడు జడ్పీ హైస్కూల్‌ను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సేద్యపు నీటి కుంటలు, అమృత సరోవర్‌ల వద్ద విరివిగా మొక్కలు నాటాలని ఆసక్తి కలిగిన రైతులు సంబంధిత మండలపరిషత్ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ కొరటా మల్లికార్జునరావు, ఏపీవో నాగ శ్రీనివాస్, టీఏ కిషోర్‌బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగమల్లేశ్వరరావు, క్లస్టర్ టీఏ గోవిందరాజు, సీసీవో రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● వెన్నా సాంబశివారెడ్డి

బెల్లంకొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసర ప్రాంతాల్లో ఉన్న వస్తువులు, ఇంట్లోని నగదు, ఆభరణాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నాగిరెడ్డిపాలెంలో ఎర్రబద్దూరి చిన్న రమణారెడ్డి గృహంలో జరిగిన బంగారు ఆభరణాలు అపహరణ విషయంపై కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. దొంగతనం ఘటన గురించి సత్తెనపల్లి డీఎస్పీ హనుమంతరావుతో ఫోన్‌లో మాట్లాడారు. పోలీసులు స్పందించి చోరీకి గురైన నగదును, ఆభరణాలను రికవరీ చేయాలని ఆయన కోరారు. ఆయనతో పాటు వెన్నా సీతారామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ తిప్పిరెడ్డి కిచ్చారెడ్డి, గ్రామ అధ్యక్షుడు వీరారెడ్డి, ఎరుకలయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

రూ.25 లక్షలతో 28 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

● ఈఈ నూతలపాటి సింగయ్య

రెంటచింతల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): గృహ వినియోగదారులకు, వ్యవసాయ అవసరాలకు ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ లైన్ల ఏర్పాటు చివరి దశకు చేరిందని ఏపీ ట్రాన్స్‌కో ఈఈ నూతలపాటి సింగయ్య చెప్పారు. బుధవారం మండలంలోని పాలువాయి గ్రామంలోని సబ్ స్టేషన్‌లో 11 కేవీ వీసీబీ(వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్స్) ఏర్పాటును పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సింగయ్య మాట్లాడుతూ పాత, కొత్త పాలువాయి, పాలువాయిగేట్ గ్రామాల్లో మొత్తం 100 కేవీ సామర్థ్యం గల 28 ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు రూ.25 లక్షలు కేటాయించామన్నారు. ఆయన వెంట ఏఈ మస్తాన్ వలి ఇతర సిబ్బంది ఉన్నారు.

కారు అదుపుతప్పి బోల్తా

● ముగ్గురికి గాయాలు

మాచర్ల రూరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కారు అదుపుతప్పి ముగ్గురికి గాయాలైన సంఘటన మండలంలోని ఏకోనాంపేట వద్ద జరిగింది. ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పాయిపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి ఇమ్మడి రామకృష్ణ హైదరాబాద్‌లో ఉంటున్నాడు. బుధవారం తన స్వగ్రామం వెళ్లేందుకు కుటుంబసభ్యులతో కలిసి కారులో బయలుదేరారు. మార్గంమధ్యలోని ఏకోనాంపేట ఎస్ టర్నింగ్ వద్దకు రాగానే కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న రామకృష్ణతో పాటు నక్కా సుబ్బయ్య, సుబ్బలక్ష్మిలకు గాయాలయ్యాయి. మిగతా నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను విజయపురిసౌత్‌లోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యులు హిల్‌కాలనీలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 21.49 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. లీకుల ద్వారా మూడు వందల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది.

ఉప్పలపాడు పీహెచ్‌సీలో కలెక్టర్ అరుణ్‌బాబు తనిఖీ



వైద్యసేవల గురించి రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

మాచర్లటౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి మండలం ఉప్పలపాడులో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ అరుణ్‌బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోజు ఎంత మంది రోగులు వస్తున్నారు, వారికి అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో ఉన్న ల్యాబ్‌లో అన్ని పరీక్షలు చేస్తున్నారా, సిబ్బంది సకాలంలో విధులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారా వంటి వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. రిజిష్టర్‌లు పరిశీలించారు. ఈహెచ్ఆర్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారా, త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బీవీ రవి, పీహెచ్‌సీ డాక్టర్ బృంగా లక్ష్మీప్రసన్న, సిబ్బంది ఉన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో తనిఖీ

వెల్దుర్తిలోని మండల పరిషత్ కార్యాలయాన్ని బుధవారం కలెక్టర్ అరుణ్‌బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పీజీఆర్ఎస్‌పై వచ్చిన అర్జీలు ఎన్ని, వాటిని సకాలంలో పరిష్కరిస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన మంత్రి కిసాన్ డబ్బులు ఇంకా జమ కాలేదని పలువురు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వాటర్ వర్క్స్ విషయాలపై చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే ప్రక్రియ పరిశీలన

మాచర్ల రూరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాయవరంలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియలో అవకతవకలు లేకుండా, రైతుల సమక్షంలో నిర్వహించాలని రీసర్వే సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అందికారి మధుకీర్తి, తహసీల్దార్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నా రు.

అనుపును సందర్శించిన కలెక్టర్

మండలంలోని నాగార్జున సాగర్ అనుపును బుధవారం కలెక్టర్ సందర్శించారు. అనుపులోని ప్రాచీన బౌద్ధ కట్టడాలను, మ్యూజియంలను, బౌద్ద స్థూపాలను, విశ్వ విద్యాలయాలను వీక్షించారు. వాటి విశిష్టతను పురావస్తు శాఖ క్యూరేటర్ కమల్‌హాసన్‌ను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మురళి, రెవెన్యూ డివిజన్ అధికారి మురళి, డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన

● ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



ప్రజా వేదికలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు ముందుకు వెళ్తున్నారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా టీడీపీ ప్రజావేదికలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ హయాంలో అరాచక పాలన సాగిందన్నారు. ఐదు సంవత్సరాలు విధ్వంసాన్ని సృష్టించిన జగన్ ప్రభుత్వానికి గత ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి తిరుగులేని విజయాన్ని అందించారన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో ప్రజలు నరకం చూశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్య పాలన జరుగుతుందన్నారు. తెనాలిలో అరాచక శక్తులను జగన్ ప్రోత్సహిస్తున్నారన్నారు. గతంలో పరామర్శకు వెళ్ళిన లోకేశ్‌పై వైసీపీ దాడి చేయించిందన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేస్తుందన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో ఏడాది కాలంలో రూ.25 కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరిగాయన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, కరీముల్లా, మస్తాన్ వలి, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రజా పరిపాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ ప్రజా వేదికలో కూటమి నాయకులు సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారన్నారు.

ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారు

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పూజల

రాజుపాలెం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): విధ్వంసకర పాలనకు ముగింపు పలికి ప్రజలందరూ సుఖసంతోషంగా జీవిస్తున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకటకోటయ్య అన్నారు. బుధవారం మండలంలోని రాజుపాలెంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్, బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్‌ను కట్‌చేసి పలువురికి పంచి పెట్టారు. రాజుపాలెంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో పల్లపాటి పెద్దిరాజు, తోట నరసయ్య, అంచుల నరసింహరావు, మొరసా శ్రీను, షేక్ అల్లాబక్షు, అంకాళ్ల ప్రభుదాసు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో..

ముప్పాళ్ళ జూన్ 4(ఆంధ్రజ్యోతి): కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త బొర్రా అప్పారావు అన్నారు. ముప్పాళ్ళలో బుధవారం సుపరిపాలన మొదలై ఏడాది కార్యక్రమం జరిగింది. అనంతరం వీర మహిళలు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు శిరిగిరి పవన్‌కుమార్ పలువురు టీడీపీ, జనసేన కార్యకర్తలు, ఉన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో హర్షిత్‌కు 352 ర్యాంకు



కురివెళ్ళ హర్షిత్

సత్తెనపల్లి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన కురివెళ్ళ హర్షిత్ ఆల్ ఇండియా జేఈఈ మెయిన్స్‌లో టాప్‌గా నిలిచారు. 10వ తరగతిలో హర్షిత్ 594 మార్కులు సాధించాడు. ఇంటర్‌లో 987 మార్కులు సాధించాడు. బుధవారం బొంబాయిలో జరిగిన ఐఐటీ అడ్వాన్స్ జేఈఈ మెయిన్స్‌లో 99.99 పర్సన్‌టేజ్ సాధించి ఆల్ ఇండియా స్థాయిలో 352వ ర్యాంకు సాధించాడు. హర్షిత్ తండ్రి సత్తెనపల్లిలో కిరాణా వ్యాపారం నిర్వహిస్తుంటాడు. హర్షిత్‌కు ఆర్యవైశ్య నేతలు అభినందనలు తెలిపారు. ఐఐటీలో కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ చేసి సాఫ్ట్‌వేర్ ఇంజనీరు కావాలన్నదే తన లక్ష్యమని తెలిపారు.

వన మహోత్సవాన్ని విజయవంతం చేయండి

● డీఆర్‌వో విజయలక్ష్మి

మాచవరం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫారెస్టు డిప్యూటీ రేంజ్ అధికారి విజయలక్ష్మి ఆయా గ్రామాల సర్పంచులకు, ఎంపీటీసీలకు, సచివాలయ సిబ్బందికి సూచించారు. బుధవారం ఎంపీపీ దారం అంబులమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌వో విజయలక్ష్మి హాజరై గురువారం జరగనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో, పాఠశాలల్లో, ఆస్పత్రుల్లో, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమాల్లో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు హాజరై కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

అన్నిగ్రామాల్లో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు

ముప్పాళ్ళ జూన్ 4(ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో రత్నం తెలిపారు. మండలంలోని మాదలలో మొక్కలు నాటేందుకు గుంతలు తీయించారు. ఆయన వెంట ఏపీవో ఏడుకొండలు ఉన్నారు.

సంక్షేమ పథకాలను అటకెక్కించిన కూటమి

● మాజీ ఎమ్మెల్యేలు నంబూరు శంకరరావు, కాసు మహేష్ రెడ్డి



ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పిస్తున్న నంబూరు శంకరరావు, వైసీపీ నేతలు

క్రోసూరు, పిడుగురాళ్ళ, సత్తెనపల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అటకెక్కించిందని మాజీ ఎమ్మెల్యేలు నంబూరు శంకరరావు, కాసు మహేష్‌రెడ్డి విమర్శించారు. బుధవారం క్రోసూరు నాలుగు రోడ్ల సెంటర్లో వైసీపీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. తరువాత తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. పిడుగురాళ్ల పట్టణంలో వెన్నుపోటు దినం, సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. వైసీపీ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహేష్‌రెడ్డి ర్యాలీ నిర్వహించి మున్సిపల్ అధికారులకు విన్నతిపత్రం అందజేశారు.

సత్తెనపల్లి పట్టణంలో వైసీపీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వద్దకు నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్ళి తహసీల్దార్ చక్రవర్తికి వినతి పత్రం అందించారు.

ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ పెరుమాళ్ళ ఎల్లి కోటయ్య, జడ్పీటీసీ షేక్ జమీల, వైసీపీ నాయకులు కోటిరెడ్డి, రెపాల శ్రీను, చింతలపూడి అశోక్, మదాల కిరణ్, వెంకటేశ్వర్లు, చిన్నకోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

నియోజకవర్గంలో భారీ ర్యాలీలు

● ఘనంగా కూటమి సంబరాలు
● బాణసంచా పేల్చిన కూటమి నేతలు
● మహిళలకు ముగ్గుల పోటీలు



పిడుగురాళ్లలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

పిడుగురాళ్ళ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అరాచక పాలనకు ముగింపు పలికి ఏడాది పూర్తి కావటంతో నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి శ్రేణులు బుధవారం సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని శివాలయం వీధిలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. గెలుపొందిన మహిళలకు కూటమి శ్రేణులు పాండురంగ శ్రీను, షేక్ బాబావలి, కటకం అంకారావు, కామిశెట్టి రమేష్, వడ్డవల్లి సర్వేశ్వరరావు, సయ్యద్ అమీర్ అలీలతో పాటు పలువురు పార్టీ నేతలు పాల్గొని బహుమతులు అందజేశారు. అనంతరం పట్టణ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీను, బీజేపీ నాయకులు వెంకయ్య, పిల్లి చెన్నారావు, ఫణిత్ రవి, మందా డేవిడ్, మేకల సాంబశివరావు, వల్లెపు రామకృష్ణ, కోట హరి మాట్లాడుతూ గురజాల నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రాకతో సుఖసంతోషంగా జీవిస్తున్నారని, ప్రశాంతంగా నిద్రిస్తున్నారన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాడిన సందర్భంగా బుధవారం సాయంత్రం పట్టణ పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణ పధాన రహదారుల్లో కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేస్తూ ఐలాండ్ సెంటర్లో మానవహారంగా ఏర్పాడ్డారు. కూటమి నేతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బాణా సంచా పేల్చారు. ఈ ర్యాలీలో సుమారు 2వేల మంది కూటమి శ్రేణులు పాల్గొన్నారు. అదేవిధంగా మాచవరం, దాచేపల్లి, గురజాల పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎక్కువ మంది ఉత్సహంగా పాల్గొన్నారు.

● మాచవరం, (ఆంధ్రజ్యోతి): మాచవరంలో బుధవారం రాత్రి టీడీపీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బస్టాండ్ సెంటర్ నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

● దాచేపల్లి (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి నగర పంచాయతీ నారాయణపురంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సమావేశం నిర్వహించారు. టీడీపీ కార్యాలయంలో సాయంత్రం కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు బెల్లంకొండ బద్రి, తంగెళ్ళ శ్రీనివాసరావు, వేముల తిరుమల కుమార్, అక్కినపల్లి బాలయ్య, రుద్రాల అచ్చారావు, కూరాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సైకో పోయి.. సైకిల్ వచ్చింది : టీడీపీ నేతలు



గురజాలలో ర్యాలీ నిర్వహిస్తున్న కూటమి నేతలు

మాచర్లటౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఏపీని పట్టి పీడిస్తున్న సైకో పాలనను విముక్తి చేసి ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు పండుగ చేసుకుంటున్నారని టీడీపీ నేతలు హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ కూడలిలో భారీ కేక్ కట్ చేసి గతేడాది జూన్ 4వ తేదీన ఎమ్మెల్యేగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి సాధించిన అఖండ విజయాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్, వైస్ చైర్ పర్సన్ యర్రాకుల సిద్ధమ్మ సిద్దయ్య, మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వజ్రం నాయక్, మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి, కొమెర అనంతరాములు, రాజబోయిన మధు, గుండాల శ్రీనివాసరావు, బండ్ల శ్రీను, శశిధర్‌రెడ్డి, అన్వర్ పట్టణ, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

పాలనను గాడిలో పెడుతున్న కూటమి

కారంపూడి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గతి తప్పిన పాలనను ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోందని కూటమి నేతలు అన్నారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తోడుగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యాన రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు పంగులూరి అంజయ్య, పుల్లయ్య, కొంగర లక్ష్మీనారాయణ, ఉన్నం లక్ష్మీనారాయ, బీజేపీ నేత శెట్టి హనుమంతురావు, జనసేన నేత తెలగలేని లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కాసుపై కూటమి నేతలు ధ్వజం

గురజాలటౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): గురజాల నియోజకవర్గంలోని రావాలంటే సిగ్గు ఉండాలని మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిపై కూటమి నేతలు మండిపడ్డారు. బుధవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో కూటమి నేతలు విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో గురజాల నియోజకవర్గంలో ఎప్పుడైనా అభివృద్ధి చేశావా, అభివృద్ధి అనే పదానికి అర్థం తెలియని నువ్వు అభివృద్ధిపై మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందంటూ ధ్వజమెత్తారు. గురజాల పట్టణాన్ని టీడీపీ హయాంలో కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మించి సెంట్రల్ డివైడర్ ఏర్పాటు చేశారన్నారు. పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలన్నీ టీడీపీ హయాంలో నిర్మించినవేనన్నారు. ఈ సమావేశంలో నాగార్జునసాగర్ కుడి కాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కటికం అంకారావు, జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, అడపా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గురజాల పట్టణ, మండల కూటమి నేతలు కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బ్రహ్మనాయుడు కూడలిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

విజయపథంలో కూటమి

● ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



కేక్ కట్ చేస్తున్న భాష్యం ప్రవీణ్, పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు

పెదకూరపాడు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమంతో జోడెద్దుల పాలనగా కూటమి విజయపథంలో నడుస్తుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక నవ భారత్‌నగర్‌లో క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల వైసీపీ అరాచక పాలనకు ఏడాది క్రితం ఇదే రోజున రాష్ట్ర ప్రజలు అంతం పలికారన్నారు. 11 సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్‌కు సిగ్గు రాలేదన్నారు. వెన్నుపోటుకు మారు పేరైన జగన్ వెన్నుపోటు గురించి మాట్లాడడం విచిత్రంగా ఉందన్నారు. వైసీపీ జరుపుకోవాల్సింది వెన్నుపోటు దినం కాదని.. గొడ్డలిపోటు దినం జరుపుకోవాలని ఎద్దేవా చేశారు. రౌడీషీటర్లను పరామర్శించేందుకు తెనాలి పర్యటనకు జగన్ వెళ్లడం సిగ్గుచేటన్నారు. ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమం పరంగా మరింత నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో సంవత్సరం కాలంలో 100కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. 30వేల ఎకరాలు రాజధాని కోసం రెండో విడత భూ సమీకరణకు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివి

● టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం

అచ్చంపేట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివని టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం అన్నారు. బుధవారం అచ్చంపేటలోని ఆంజనేయుడి విగ్రహం సెంటర్లో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ప్రజలను మభ్య పెట్టడానికి వెన్నుపోటు అనే నినాదంతో ముందుకు వస్తున్నాడని ఆశీర్వాదం తెలిపారు. కార్యక్రమంలో ఎనిగండ్ల కోటయ్య, బత్తుల శ్రీనివాసరావు, రాయిడి సాంబశివుడు, చల్లా అనూపకళ, తాళ్ళూరి సుబ్బారావు, రవి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ధరణికోటలో అట్టహాసంగా ప్రజాతీర్పు దినం

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని ధరణికోటలో అట్టహాసంగా ప్రజాతీర్పు దినాన్ని నాయకులు జరుపుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు మల్లాది విష్ణు ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కే వసంతరావు, శౌరయ్య, సాయి, నరసింహారావు, సాంబయ్య, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సుపరిపాలన మొదలై ఏడాది : మస్తాన్ షరీఫ్

బెల్లంకొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వ సుపరిపాలన మొదలై సంవత్సరం పూర్తయిందని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్ పేర్కొన్నారు. బుధవారం బెల్లంకొండ టీడీపీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని టీడీపీ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు అక్కల వెంకట రామిరెడ్డి, యన్నం సీతారామిరెడ్డి, గుడిసె కొండయ్య, వర్ల వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి సత్యనారాయణ, నాగమణి బాయి, హనుమంతరావు నాయక్, పీఎస్‌కే రసూల్, ఎన్ పిచ్చయ్య, సయ్యద్ జానీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







మా"నస" సరోవరంలో... ఆహ్లాదం కను"మ(ము)రుగు"

అది గుంటూరు నగరంలో ఉన్న ఒకే ఒక ఆహ్లాదకరమైన ప్రదేశం.... పచ్చని చెట్లు వాటి నడుమ పారే సెలయేరులో బోటింగ్ చేస్తూ.... పచ్చిక బయళ్ళులో చెట్లపై ఉన్న పక్షులను, జంతువులను చూస్తూ ఆహ్లాదకరంగా నగర ప్రజలు గడిపేందుకు వచ్చేవారు. ఇది నగర సమీపంలో ఉన్న ఒకప్పటి మానస సరోవరం పరిస్థితి. తాజాగా ఇక్కడ ఆహ్లాదం కనుమరుగై ఆ ప్రాంతమంతా మురుగునీటి గుంటల్ని తలపిస్తోంది. రెండున్నర దశాబ్దాల క్రితం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఈ ఉద్యానవనం ప్రస్తుతం అద్వాన స్థితికి చేరింది.పచ్చిక బయలు స్థానంలో బురదమయంగా మారింది. గుంటూరు నగరం సమీపంలోని తక్కెళ్ళపాడు వద్ద ఉన్న మానస సరోవరం దుస్థితి.

-గుంటూరు (ఆంధ్రజ్యోతి)

వెంటాడుతున్న.. ప్లాస్టిక్ భూతం



- చర్యలు తీసుకొంటున్నా వదలని ప్లాస్టిక్
- మానవ శరీరాల్లోకి చొచ్చుకొస్తున్న సూక్ష్మ ప్లాస్టిక్ పదార్థాలు
- నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం



బాపట్ల మండలం ముత్తాయపాలెంలో రోడ్డు పక్కనే డంప్ చేసిన ప్లాస్టిక్ వ్యర్థాలతో కూడిన చెత్తాచెదారం

గుంటూరు, బాపట్ల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మానవాళికే కాకుండా జంతుజాతులకు నేడు ప్లాస్టిక్ ముప్పుగా పరిణమించింది. ప్రపంచ వ్యాప్తంగా ఏ మూలకు వెళ్లినా ప్లాస్టిక్‌తో ఉత్పత్తి అయిన వస్తువులే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఒకసారి వినియోగించి పడేసే ప్లాస్టిక్ ఉత్పత్తులు పర్యావరణానికి సవాలు విసురుతున్నాయి. వీటిని సరైన పద్ధతిలో డిస్పోజ్ చేయడం లేదు. డస్టుబిన్‌లు, డ్రెయిన్లలో బాధ్యతారహితంగా పడేస్తున్నారు. డ్రెయిన్లలో వేసినవి వర్షాకాలం వరదనీటితో పాటు ప్రవహించి నదులు, సముద్రాల్లోకి చేరిపోతున్నాయి. డస్టుబిన్‌లలో వేసినవి జంతువుల కడుపులోకి చేరి వాటి ఆయువుని తీస్తున్నాయి. ప్లాస్టిక్ వలన తనకేమి కాదులే అన్న నిర్లక్ష్యం ప్రతీ ఒక్కరిలో గూడు కట్టుకుపోయింది. అయితే అ వి క్రమక్రమంగా ప్రజల శరీరాల్లోకి సూక్ష్మంగా చేరుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే కచ్చితంగా మన పర్యావరణం దెబ్బతినడం ఖాయం. ఈ ప్రమాదాన్ని దశాబ్ధాల క్రితమే గ్రహించిన యూ ఎన్‌వో ఏటా జూన్ 5వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఈ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది. 2025 సంవత్సరానికి ప్లాసిక్ కాలుష్యాన్ని ఓడించు అన్న నినాదాన్ని ఇచ్చింది. ఇప్పటికే దీనిపై రైల్వేలో 15 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా అవగాహన తీసుకొచ్చేందుకు చేస్తోన్న ప్రయ త్నాలకు ప్రజలంతా సంఘీభావం ప్రకటించి ఆచరిస్తే కొంతలో కొంత మార్పు అయినా వస్తుంది.

జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని కొన్ని సంవత్సరాల క్రితమే నిషేధించారు. అయితే వాటిపై పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. నగరపాలకసంస్థ, మునిసిపాలిటీలు అరకొరగా దాడులు నిర్వహించి రూ. 500 నుంచి రూ. 1500 వరకు పెనాల్టీ వేయడం తప్పా ఎవరైతే వాటిని వినియోగిస్తున్నారో వాళ్లలో మార్పు తీసుకురాలేకపోతున్నాయి. నేడు ఏ వ్యాపార దుకాణానికి వెళ్లి చూసినా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, స్ట్రాలు, టార్పాలిన్ పట్టాలు, స్పూన్‌లు, వాటర్, కూల్ డ్రింక్స్ పెట్ బాటిల్స్, గ్లాసులు, రైస్‌బ్యాగులు, ఆహార పదార్థాలు ప్యాక్ చేసే ప్లాస్టిక్ డబ్బాలు, పాలప్యాకెట్లు వంటివి కనిపిస్తూనే ఉన్నాయి. వీటిని వినియోగదారులు ఒకసారి వాడటం మరుసటి రోజున డస్టుబిన్/కాలువలో పడేయడం చేస్తున్నారు. రీయూజబుల్ వస్తువులను మొక్కుబడిగా వినియోగించడం మినహా ఎప్పుడో వాటికి మంగళం పాడేశారు. స్టీలు, గ్లాసు వంటి పాత్రలను వినియోగించడం లేదు. గతంలో వేసవి వచ్చిందంటే ఊరగాయ పచ్చళ్లు పింగాణితో తయారు చేసిన జాడీల్లో పెట్టేవారు. నేడు వీటిని కూడా ప్లాస్టిక్ బక్కెట్‌లు ఆక్రమించేశాయి.

స్థానికంగానూ ఇక్కడ ప్లాస్టిక్ వస్తువుల తయారీ ఫ్యాక్టరీలుండగా, ఎక్కువగా ఇతర జిల్లాలు, రాష్ట్రాల్లో తయారైన ఉత్పత్తులు నిత్యం టన్నుల కొద్దీ దిగుమతి అవుతున్నాయి. వీటిని నియంత్రించే పరిస్థితి జిల్లాలో ఏ కోశాన కనిపించడం లేదు. పెనాల్టీలతో సరిపెడుతుండటం వలన వినియోగదారుల్లో ఎలాంటి మార్పు రావడం లేదు. ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా జూట్‌బ్యాగులు, స్టీలు, గాజు పాత్రల వినియోగాన్ని ప్రోత్సహించడం లేదు. ఒకదశలో అధికార యంత్రాంగం గట్టిగా చర్యలు తీసుకోవడంతో చాలామంది ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా క్లాత్‌బ్యాగులు వినియోగించారు. అనతికాలంలోనే అది అటకెక్కి మళ్లీ యథాతథ స్థితికి చేరుకున్నది. సూక్ష్మ ప్లాస్టిక్ పదార్థాలు మానవుల శరీ రాల్లోకి ప్రవేశిస్తున్నాయని వైద్యులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నా మార్పు రావడం లేదు.

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనేది ఒకటి ప్రతీ జిల్లాలోనూ ఉన్నది. అయితే దీనికి ఒక ఈఈ స్థాయి అధికారి, కొద్ది మంది సిబ్బంది మాత్రమే ఉంటారు. వీళ్లు ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ఒక వారం ముందు ఎంతో ఘనంగా కరపత్రాలు, పోస్టర్లు ఆవిష్కరింప చేస్తారు. జూన్ 5వ తేదీన ఒక ర్యాలీ, సమావేశం నిర్వహించి మమ అనిపిస్తారు. అంతకుమించి ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోరు. ప్రజల్లో మార్పు తీసుకురావడానికి నిరంతరం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఏ ఒక్కరూ ఆలోచన చేయడం లేదు. అవగాహన కార్యక్రమాలు నిత్యం జరిగి ప్లాస్టిక్ వినియోగాన్ని కట్టడి చేసే చర్యలు కొనసాగితేనే కొంతలో కొంత మార్పు వస్తుంది. లేదంటే ప్లాస్టిక్ దెబ్బకు పర్యావరణం కుప్ప కూలిపోయే పరిస్థితి ఎంతో దూరంలో లేదన్నది ప్రతీ ఒక్కరూ గ్రహించాలి.

ప్రమాదంలో పర్యావరణం

ప్లాస్టిక్ కాలుష్యం గ్రహసంక్షోభంగా మారింది. మైక్రోప్లాస్టిక్‌లు మహాసముద్రాలు, పర్వతశిఖరాలు, మానవ దేహాల్లోనూ కనిపిస్తున్నాయి. నానాటికి పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్నది. రుతువులు గతితప్పుతున్నాయి. అడువులు అంతరించిపోతున్నాయి. భూగర్భజలాలు తగ్గిపోతున్నాయి. నదులు, సముద్రాలు కలుషితమౌతున్నాయి. ఈవిధంగా జరిగితే మానవ మనుగడ ప్రమాదపుటంచులో పడుతుంది. అడవుల్లో చెట్లను విచ్చలవిడిగా నరికివేయడంతో పచ్చనిచెట్లు ఎండిపోతున్నాయి. తీరంలోని మడ అడవులు అంతరించిపోయాయి. అదేవిధంగా తీరంలో విస్తరించిన చెట్లు సైతం సంరక్షణ లేక ఎండిపోతున్నాయి. బాపట్ల మండలం సూర్యలంక తీరంలో అటవీప్రాంతం నానాటికి అంతరిస్తున్నది. దీనివల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్నది. ఇదేవిధంగా కొనసాగితే భవిష్యత్తులో మానవజీవితం ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది.



బాపట్ల మండలం సూర్యలంక తీరంలోని అటవీప్రాంతంలో ఎండిపోతున్న మోడులతో ఉన్న చెట్లు

నేడు రాజధానిలో... వనమహోత్సవం

- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- అనంతవరం పార్క్‌లో ఒకే సారి రెండు వేల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు



అనంతవరం పార్క్‌లో నాటేందుకు లారీలో నుంచి దించుతున్న మొక్కలు



సిద్ధం అయిన వేదిక

తుళ్లూరు, (అనంతవరం) జూన్ 4, (ఆంధ్ర జ్యోతి) రాజధాని అమరావతి నగరాన్ని బ్లూ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దటమే ధ్యేయంగా పెట్టుకున్న సీఎం చంద్రబాబు నాయుడు గతం లో కూడా రాజధానిలో పెద్ద ఎత్తున వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క మొక్క నాటింది లేదు. తిరిగి అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగు లు వేస్తుంది. రాజధాని గ్రామం అనంతవరం రెవెన్యూలో గత టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన 20 ఎకరాల పార్కులో గురువారం ప్రపంచ పర్యావరణ దినత్సవాన్ని పురస్కరించుకొని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లను అధికారులు 36 గంటల్లో పూర్తి చేయటం విశేషం. ఒకేసారి రెండు వేల మొక్కలను నాటేందుకు ఏర్పాట్లు చేశారు. సభా వేదిక పనులు పూర్తి చేశారు. రైతులు, రైతు కూలీలు, మహిళలు సీఎం కార్యక్రమానికి భారీగా హాజరవుతారని అధికారులు చెపుతున్నారు. భారీ ఎత్తున పోలీసు బలగాలు సభా వేదిక వద్దకు చేరుకున్నాయి. కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నారు. వేదిక దక్షిణం వైపు పబ్లిక్ పార్కింగ్ కోసం చదును చేశారు. వర్షం పడినా ఇబ్బందులు లేకుండా కార్యక్రమం సజావుగా జరిగేందుకు ఏర్పాటు చేస్తున్నారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ భార్గవ తేజ, సీఎం చీఫ్ సెక్యూరిటీ అధికారి, ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఏడీసీ, సీఆర్డీఏ, రెవెన్యూ అధికారులు ఏర్పాట్లను సమీక్షించారు. సభకు వచ్చే వారికి మంచి నీరు, అల్పాహారం అందించే ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు సీఎం, డిప్యూటీ సీఎం వేదిక వద్దకు వస్తారు. మొక్కలు నాటిన అనంతరం వేదిక నుంచి ప్రసంగిస్తారు. 12.30 గంటల కల్లా కార్యక్రమం ముగుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్‌లో జిల్లా లిఫ్టర్ల సత్తా

మంగళగిరి సిటీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లా ఒంగోలు పట్ట ణంలో ఈ నెల రెండో తేదీ వరకు మూడు రోజులపాటు జరిగిన ఏపీ స్టేట్ సబ్‌జూనియర్స్, జూని యర్స్, సీనియర్స్ మాస్టర్స్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్, బెంచిప్రెస్ పోటీల్లో గుంటూరు జిల్లాకు చెందిన పవర్ లిఫ్టర్లు సత్తా చాటారు. ఈ వివరాలను జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మాకుల విజయభాస్కరరావు, షేక్ నంధాని బుధవారం వెల్లడించారు. ఆయా విభాగాల్లో వ్యక్తిగత పతకాలతోపాటు సబ్ జూనియర్స్‌లో బాలికల టీం చాంపియన్‌షిప్‌లో ద్వితీయ స్థానం, బాలుర టీం చాంపి యన్‌షిప్‌లో తృతీయ స్థానం, జూనియర్స్ మహిళల టీం చాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం, జూనియర్స్ పురుషుల టీం చాంపియన్‌షిప్‌లో తృతీయ స్థానం, సీనియర్స్ మహిళల టీం చాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం, సీనియర్స్ పురుషుల టీం చాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం, ఓవరాల్ టీం చాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం సాధిం చారని తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులను ఏపీ పవర్ లిఫ్టింగ్ అసోసి యేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సకల కోటేశ్వరరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంటా వెంకటేశ్వరరావు, సకల సూర్యనారాయణ, జిల్లా వైస్‌చైర్మన్ ఆర్ఎస్ వంశీకృష్ణ, కోశాధి కారి గుమ్మడి వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు.



పతకాలు సాధించిన లిఫ్టర్లతో అసోసియేషన్ ప్రతినిధులు

ఇసుక రీచ్‌ల మూతతో.. ఇక్కట్లు

- ఉపాధి కోల్పోయిన కార్మికులు
- శిథిలావస్థలో ఇసుక పడవలు
- ఆరేళ్లుగా పనుల్లేక ఇబ్బందులు
- కూటమి పనులు కల్పిస్తుందని ఎదురుచూపు

అచ్చంపేట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : ఇసుక కార్మికులు ఉపాధి కోల్పోయి ఆరు సంవత్సరాలు కావస్తుంది. లక్షల రూపాయల విలువ చేసే ఇసుక పడవలు శిథిలావస్థకు చేరుకున్నాయి. మండలంలోని కస్తల, కోనూరు, అంబడిపూడి, చామర్రు తదితర ప్రాం తాల్లో ఇసుక విరివిగా లభ్యమవుతుంది. ఇసుక రీచ్‌లు కూడా ఉన్నాయి. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మండలంలోని కార్మికులకు, దూర ప్రాంతాల నుంచి ఉపాధికి వచ్చే కార్మికులకు పనులు లేక ఉపాధి కోల్పోయారు. వైసీపీ ప్రభుత్వంలో మూతపడిన ఇసుక పడవలు ఒడ్డుకు చేరి శిథిలావస్థకు చేరుకున్నాయి. కస్తల కృష్ణానది ఒడ్డున సుమారు వందకు పైగా ఇసుక పడవలు ఉన్నాయి. ఇవే కాక చుట్టు పక్కల రేవుల్లో నుంచి ఇసుక పడవలు వస్తుంటాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ రేవులో మూడు వందలకు పైగా ఇసుక పడవలు ఉన్నాయి. ఒక్కో పడవకు 15 మంది కార్మికులు, క్రేన్ దగ్గర పని వారు, లారీల వద్ద పని చేసే వారు సుమారు ఒక్క కస్తల రేవులోనే నాలుగు వేల మందికి పైగా నిత్యం పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారు. అలాంటిది వైసీపీ ప్రభుత్వం రావటంతో పడవలకు పనుల్లేక ఇసుక కార్మికులు జీవనోపాధి కోల్పోయారు. ఒడ్డుకు చేరిన ఒక్కో పడవ ఖరీదు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉంటుంది. అలాంటి పడవలు నేడు శిథిలావస్థకు చేరి మరమ్మతులకు లోనయ్యాయి.

కస్తల గ్రామ కృష్ణానది ఒడ్డున నిలిచి ఉన్న ఇసుక పడవలు





శిథిలావస్థలో ఉన్న పడవను బాగు చేసుకుంటున్న యజమాని

ఉపాధి కోల్పోయిన ఇసుక కార్మికులకు కూటమి పనులు కల్పిస్తుందని పడవల యజ మానులు, ఇసుక కార్మికులు ఎదురు చూస్తున్నారు. పెదకూరపాడు, సత్తెనపల్లి, బెల్లం కొండ, క్రోసూరు, అచ్చంపేట మండలాల వారే కాక కృష్ణా జిల్లా నుంచి కూడా వచ్చి ఇక్కడ పనులు చేసుకునేవారు. నిత్యం వేలాది మంది కార్మికులకు ఉపాధి కలుగ చేసిన ఇసుక రేవు నేడు వెలవెల బోతుంది.

పనులు కల్పించండి



కస్తల ఇసుక రేవులో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వందలాది మందికి పని దొరి కేది. పడవలకు పనులు దొరకటం వల్ల అనేక మంది కార్మికులు ఉపాధి పొందేవారు. 20 సంవత్సరాల నుంచి ఇసుక పని చేస్తున్నాను పది లక్షలు వెచ్చించి ఇసుక పడవ కొనుగోలు చేశాను. ఆరు సంవత్సరాలుగా ఇసుక పని లేక ఇబ్బందులు పడుతున్నాను. పనులు కల్పించండి.


సయ్యద్ మహబూబ్ సుభాని, పడవ యజమాని

ఎండకు ఎండి మరమ్మతులు



పనులు లేక ఒడ్డున ఉంచటం వల్ల లక్షల ఖరీదు చేసే పడవలు ఎండకు ఎండి మరమ్మతులకు వచ్చాయి. సుమారు రెండు లక్షలు ఖర్చవుతుంది. కూటమి ప్రభుత్వం ఇసుక పనులు కల్పిస్తుందని ఆశిస్తున్నాను.

ముమ్మసాని ఏడుకొండలు, తాడువాయి, యజమాని



పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

తాగునీటి సమస్య పరిష్కారానికి

రూ.56 లక్షలు జడ్పీ నిధులు మంజూరు

● ఎమ్మెల్యే ప్రతిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట నియోజకవర్గంలోని మానుకొండవారిపాలెం, గణపవరం గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.56 లక్షల జడ్పీ నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే ప్రతిపాటి పుల్లారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిలకలూరిపేట మండలం మానుకొండవారిపాలెంలో 40 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం, నాదెండ్ల మండలం గణపవరంలో నూతన ఫిల్టర్ బెడ్ల నిర్మాణానికి ఈ నిధుల కేటాయింపు జరిగిందని పేర్కొన్నారు. త్వరలో ఇందుకు సంబంధించిన టెండర్లు ఖరారుచేసి పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. తన విజ్ఞప్తిపై ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ గణపవరం గ్రామాన్ని సందర్శించి, ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారని వివరించారు. చిలకలూరిపేట మున్సిపాలిటీలో విలీనం వల్ల తమ గ్రామాలకు జరిగిన నష్టాన్ని గ్రామస్థులే స్వయంగా ఆయనకు తెలియచేశారని పేర్కొన్నారు. ప్రధానమైన తాగునీటి సమస్య పరిష్కారానికి సరిపడా నిధుల్ని జడ్పీ నుంచి కేటాయించాలని జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబసును కృష్ణ తేజ ఆదేశించారని తెలిపారు.



నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

● కలెక్టర్ అరుణ్‌బాబు

నరసరావుపేట టౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నిర్లక్ష్యంగా వ్యవహరించిన సీఈవోలు, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పీ అరుణ్‌బాబు హెచ్చరించారు. బుధవారం నరసరావుపేట కలెక్టరేట్‌లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ 6వ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సీఈవోలు జూన్ 30వ తేదీకి ముందు నిరర్థక ఆస్తులు నూరుశాతం వసూలు చేయాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్‌కు ముందు జిల్లాలో ఎరువులు వ్యాపారం చేయని 21 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు వ్యవసాయ శాఖ నుంచి ఎరువుల లైసెన్స్‌లు పొందాల్సి ఉందన్నారు. అందుకు కావలసిన కృషి విజ్ఞాన్ కేంద్రం దర్శి నుంచి సర్టిఫికెట్ తీసుకోవాలని అదేశించారు. ఈ 21 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సీఈవోలు జూన్ 10వ తేదీలోపు తప్పనిసరిగా జీఎస్‌టీ నంబర్ తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు తాము చేపట్టబోయే వ్యాపార అభివృద్ధి ప్రణాళికలను సిద్ధంచేసి రాబోయే 7వ డీసీడీసీ సమావేశానికి సమావేశానికి సమర్పించాల్సిందిగా ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు నిర్వహిస్తున్న కామన్ సర్వీస్ సెంటర్ల లావాదేవీలను పెంచాలని సూచించారు. గోదాములను 100శాతం వినియోగించేందుకు కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలని సంబంధిత శాఖలను కలెక్టర్ ఆదేశించారు. నికర విలువ ఉన్న అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు జూన్ 30వ తేదీ లోపు డబ్ల్యూడీఆర్‌ఏ గుర్తింపు పొందాలని ఆదేశించారు. వివిధ కారణాలతో మూసివేసిన ధూళిపాళ్ళలోని ఆంధ్రా బ్యాంకు ఫార్మర్స్ సర్వీస్ కో ఆపరేటివ్ సొసైటీ పెట్రోల్ బంక్‌ను తిరిగి ప్రారంభించేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులతో చర్చించి త్వరగా ప్రారంభించాలని సూచించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకానికి సంబంధించిన పురోగతి సరిగాలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జీడీసీసీబీ సీఈవో తక్షణమే రుణ విధానాలను నిర్ణయించి, అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి ఎం.వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర్‌నాయక్, మత్స్యశాఖ జిల్లా అధికారి సంజీవరావు, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి కే.కాంతారావు, సూపరింటెండెంట్ ఇంజనీర్ పంచాయతీరాజ్ జీడీసీసీబీ ఏజీఎం సుబ్బారావు, జిల్లా సహకార ఆడిట్ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చంద్రబాబు నాయుడు కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, కమిషనర్ జశ్వంతరావు తదితరులు

స్వచ్ఛ నరసరావుపేటకు సహకరించాలి

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛ నరసరావుపేటకు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం నరసరావుపేట పట్టణంలోని చంద్రబాబునాయుడు కాలనీలో మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంతరావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ అకాల వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. డెంగీ, మలేరియా, విషజ్వరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అకాల వర్షాల కారణంగా వ్యాధులు దరిచేరకుండా ఉండేందుకు మురికి కాలువల్లో దోమల మందు చల్లించామన్నారు. ఈ కార్యక్రమం అన్ని వార్డులలో ప్రతి రోజు జరపాలని ప్రభుత్వం ఆదేశాల మేరకు జరిపించటం జరుగుతుందన్నారు. కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెనుకున్నారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రతి వార్డులో కాలువలలో పూడికనుతీసి శుభ్రం చేస్తున్నామన్నారు. వర్షం వచ్చినప్పుడు నరసరావుపేటలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసకుంటున్నామని తెలిపారు. ప్రజలు కాలువలలో చెత్త వేయకుండా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, మున్సిపాలిటీ వారికి సహకరించాలని కోరారు.



గదులిలా ఉంటే విద్యార్థులు ఎలా చేరతారు?

● అసిస్టెంట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ వరదా సుబ్బారావు



ఈపూరు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఏపీసీ వరదా సుబ్బారావు

ఈపూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కాలేజీ గదులు ఇంత అధ్వానంగా ఉంటే కొత్తగా ఎవరు చేరతారని అసిస్టెంట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ వరదా సుబ్బారావు అసహనం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన ఈపూరులోని కేజీబీవీ, హైస్కూల్, మోడల్ స్కూల్‌ను ఏపీసీ వరదా సుబ్బారావు బుధవారం సందర్శించారు. ముందుగా కేజీబీవీని పరిశీలించారు. జూన్ 2వ తేదీన కళాశాల ప్రారంభించాల్సి ఉండగా ఇక్కడ అలాంటి వాతావరణం కన్పించడం లేదన్నారు. ఉపాధ్యాయులు లేరు. గదులలో ఎక్కడ చెత్త అక్కడే ఉంది. మరుగుదొడ్ల పరిస్థితి మరీ అధ్వానంగా ఉండడం చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతనంగా నిర్మిస్తున్న గదులను పరిశీలించారు. పాఠశాల చుట్టూ అధ్వానంగా పిచ్చి చెట్లు పెరిగిపోయి ఉండడం చూసి ఇది విద్యాలయమేనా అన్నారు. ఏపీసీ వచ్చిన సమయంలో ఉపాధ్యాయులు ఎవరూ పాఠశాలలో లేరు. విద్యాలయం భవనం గోడలపై చెట్లు తొలగించాలని సూచించినప్పటికీ నిర్లక్షంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం హైస్కూల్‌లో పీఎంశ్రీ పథకంలో సుమారు రూ.10లక్షలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఏపీసీ పరిశీలించారు. నిధులు ఉన్నప్పటికి పనులు జరగకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. 38 మండలాలలో రూ.12కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. నిధులు మంజూరు చేసినప్పటికి ఈపూరు హైస్కూల్‌లో పనులు ముందుకు సాగకపోవడానికి కారణా లు అర్థం కావడంలేదన్నారు. ఆర్వో ప్లాంటుకు విద్యు త్ లేకపోవడంతో మూలనపడేయడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వనికుంట సమీపంలో నిర్మాణంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ భవనంను పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరానికి అందించాలని సూచించారు.



నూతన గదుల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఏపీసీ సుబ్బారావు




ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న దాతలు

యోగానంద లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి విరాళం

నరసరావుపేట టౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోటబజార్ పులుపుల వారి వీధిలోని వీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రూ.3లక్షల విరాళం బుధవారం అందజేశారు. పట్టణంలోని వైభవ్ జ్యువెలరీస్ అధినేత పెనుగొండ వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన భార్య రత్నకుమారి, కుమారులు ప్రభాకర్, ప్రతాప్‌లు ఈ విరాళాన్ని అందజేశారు. 16 స్తంభాలతో కూడిన ముఖ మండపంలో ఎనిమిదవ స్తంభానికి ఈ విరాళాన్ని దేవస్థాన కమిటీకి అందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వనమా కృష్ణ, కోవూరు శివశ్రీనుబాబు, గజవల్లి మురళి, కొప్పురావూరి నాగేశ్వరరావు, మున్నలూరి సత్యనారాయణ, రాచూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

వినుకొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నేడు వినుకొండ ఆర్టీసీ డిపో ఆవరణలో డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ జే.నాగేశ్వర రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ డిపో పరిధిలోని బస్సు సర్వీస్‌లపై సూచనలు, సలహాలు, ఎదురైన సమస్యలపై సాయంత్ర 3 గంటల నుంచి 4 గంటల వరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొని ఫోన్ చేయవలసిన వారు 9959225431ను సంప్రదించాలన్నారు.

నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

వినుకొండ టౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం 4 గంటలకు గుర్తింపుపొందిన వివిధ రాజకీయ పార్టీ నాయకులకు, ఏఈఆర్వోలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు వినుకొండ తహసీల్దార్ సురేష్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

మొక్కలు నాటిన ఒయాసిస్ సభ్యులు

చిలకలూరిపేట, జూన్4 (ఆంధ్రజ్యోతి): స్థానిక సేవాసంస్థ ఒయాసిస్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో సాయిబాబా గుడి వద్ద మొక్కలను నాటారు. సంస్థ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ, కార్యదర్శి కరణం విజయలక్ష్మి, జనసేన నాయకులు తోట రాజారమేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రొంపిచర్ల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మర్రిచెట్టుపాలెం సబ్ స్టేషన్ పరిధిలో నేడు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్టు ఏఈ రాంబాబు బుధవారం తెలిపారు. విప్పర్ల, మర్రిచెట్టుపాలెం, సంతగుడిపాడు, రెడ్డిపాలెం, బెహరా వారిపాలెంలలో సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలని కోరారు.

ఈపూరు గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటలు పోటీలు

ఈపూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఈపూరు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో బుధవారం విద్యార్థులకు ఆటలు, వక్తృత్వ, చిత్రలేఖనం, కథలు పోటీలను నిర్వహించారు. విజేతలకు ఈ నెల 6వ తేదీన విజ్ఞాన శిబిరం ముగింపులో బహుమతులు అందజేయడం జరుగుతుందని గ్రంథాలయాధికారి గంటా శ్రీనివాసరావు తెలిపారు.

నాదెండ్ల ఆర్ఐగా సంతోష కుమారి బాధ్యతల స్వీకారం

నాదెండ్ల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పీ సంతోష్ కుమారి బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో వినుకొండ మండల తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీ సీతారామాంజనేయస్వామి

వైభవంగా కోదండ రామస్వామి ఆలయ వార్షికోత్సవం

రొంపిచర్ల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అచ్చయ్యపాలెంలోని శ్రీసీతా లక్ష్మణ హనుమత్ సమేత కోదండరామస్వామి ఆలయ 15వ వార్షికోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు రత్నాకరం రామకృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన మాజీ ఎంపీపీ

రొంపిచర్ల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొనకంచివారిపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా నియమితులైన మొండితోక రాణి భర్త మొండితోక రామారావు బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడును కలిశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుతో కలసి అచ్చెన్నాయుడును కలిసి రాణికి పదవి ఇవ్వటంపై కృతజ్ఞతలు తెలిపారు.

కారు అదుపుతప్పి బోల్తా

మాచర్ల రూరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కారు అదుపుతప్పి ముగ్గురికి గాయాలైన సంఘటన మండలంలోని ఏకోనాంపేట వద్ద జరిగింది. ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పాయిపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి ఇమ్మడి రామకృష్ణ హైదరాబాద్‌లో ఉంటున్నాడు. బుధవారం తన స్వగ్రామం వెళ్లేందుకు కుటుంబసభ్యులతో కలిసి కారులో బయలుదేరారు. మార్గంమధ్యలోని ఏకోనాంపేట ఎస్ టర్నింగ్ వద్దకు రాగానే కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న రామకృష్ణతో పాటు నక్కా సుబ్బయ్య, సుబ్బలక్ష్మిలకు గాయాలయ్యాయి. మిగతా నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి.

విధ్వంస పాలనపై ప్రజలు గెలిచిన రోజు

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



టీడీపీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, కొల్లి బ్రహ్మయ్య తదితరులు

నరసరావుపేట టౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఏడాది క్రితం ఇదే రోజున విధ్వంస పాలనపై ప్రజలు గెలిచారని, అరాచక కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం నరసరావుపేట పట్టణంలోని టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో కూటమి పాలన ఏర్పాటై సంవత్సరం అవుతున్న సందర్భంగా, ప్రజా తీర్పులో భాగంగా కేక్ కట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజలు గెలుపని, ప్రజా తీర్పు కూటమి ప్రభుత్వంపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. నారా చంద్రబాబునాయుడు అనుభవం, పవన్ కల్యాణ్ ఆశయానికి, నరేంద్ర మోడీ సహకారం పుష్కలంగా లభించడంతో ఆంధ్రప్రదేశ్ పునఃనిర్మాణం ప్రారంభమైందన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన రాష్ట్ర



విజయోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు

ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ఇదే స్ఫూర్తితో పనిచేస్తామని, ప్రజలు అండగా నిలుస్తారని అన్నారు. ప్రజా తీర్పు దినం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, తెలుగు యువత కుమ్మెత కోటిరెడ్డి, మాజీ ఎంపీపీ మొండితోక రామారావు, రాయల శ్రీనివాసరావు, చింతిరాల బాలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో...

నరసరావుపేట టౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేటలోని టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో బుధవారం ప్రజా తీర్పు కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్‌బాబు, రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ మస్తాన్ షరీఫ్, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, జాన్సి చంద్రశేఖర్, గిద్దల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరి పేటలో...

చిలకలూరిపేట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం విజయోత్సవ దినాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. విజయోత్సవానికి గుర్తుగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. 2019 నుంచి 2024 వరకూ జరిగిన విధ్వంసకర పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగిన శుభదినం అంటూ విజయోత్సవం జరుపుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పట్టణ టీడీపీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్‌లు పాల్గొన్నారు.

అరాచక పాలన నశించి ఏడాది

జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ

నరసరావుపేట టౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): అరాచక పాలన ముగిసి ఏడాదైందని, గత ఏడాది జూన్ 4న ఫలితాలతో అంతమై జగన్‌మోహన్‌రెడ్డి పాలన విరగడై పోయిందని జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ అన్నారు. బుధవారం నరసరావుపేట పట్టణంలో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కల్యాణ్ ఆదేశాలతో నరసరావుపేట జనసేన కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. అనంతరం చీకటి కాలనీ, ప్రకాష్ నగర్, సత్తెనపల్లి రోడ్డులోని వినాయకుని గుడి వద్ద, మల్లమ్మ సెంటర్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ మాట్లాడుతూ గత జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చాయని, ఆ ఫలితాలలో వైసీపీని 11 సీట్లుకే పరిమితం చేశారన్నారు. ఈ ఏడాది కాలంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో నడుస్తున్నామన్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు జీబీఎస్ ప్రసాద్, రొంపిచర్ల మండల అధ్యక్షుడు అచ్చుల సాంబశివరావు, బెల్లంకొండ ఈశ్వర్, ఎస్‌కే అష్రూఫ్, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

తిమ్మాయిపాలెంలో రంగవల్లులు

వినుకొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) కూటమి ప్రభుత్వ ఏడాది పూర్తి అయిన సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు, వినుకొండ జనసేన పార్టీ నాయకులు కొణిజేటి నాగశ్రీను రాయల్ ఆధ్వర్యంలో తిమ్మాయిపాలెంలో పరిపాలనకు ఏడాది పేరుతో మహిళలు పెద్ద సంఖ్యలో ఇంటింటికీ రంగవల్లులు వేసి పండుగ జరుపుకున్నారు. కార్యక్రమంలో అడపాల రామకృష్ణ, వెంకట్రావు, ప్రసాద్‌తో, పాటు మహిళలు, వీర మహిళలు పాల్గొన్నారు.





తిమ్మాయిపాలెంలో ఇంటింటికీ రంగవల్లులు వేసిన మహిళలు

● వినుకొండ టౌన్: కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు, వినుకొండ జనసేన పార్టీ నాయకులు కొణిజేటి నాగశ్రీను రాయల్ ఆధ్వర్యంలో టీడీపీ, బీజేపీ పార్టీకు చెందిన నాయకులతో కలిసి శివయ్య స్తూపం సెంటర్‌లో పీడ విరగడై ఏడాది పేరుతో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాగశ్రీనురాయల్, షమీమ్, ఆయూబ్‌ఖాన్, మేడమ్ రమేష్, పివి సురేష్, కౌన్సిలర్లు షకీలా బేగం పాటు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో...

చిలకలూరిపేట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి):జనసేన పార్టీ ఆధ్వర్యంలో కూడా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు విజయోత్సవ దినాన్ని ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో గ్రామాలలో వేడుకలు నిర్వహించి, సంక్రాంతి ముగ్గులు వేసి, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. పార్టీ స్థానిక సమన్వయకర్త తోట రాజా రమేష్ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ నాయకులు సుభాని, మునీర్ హాసన్, ఖాదర్ భాష, కూరపాటి శివశంకర్, శరత్, నరసింహారావు పాల్గొన్నారు.



వినుకొండలో టపాసులు కాలుస్తున్న యువకులు

వైసీపీ నాయకుల వెన్నుపోటు దినం ర్యాలీ

చిలకలూరిపేట, జూన్4 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో వెన్నుపోటు దినం ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వ తీరును నిరసిస్తూ వైసీపీ శ్రేణులు నినాదాలు చేస్తూ ర్యాలీ జరిపారు. స్థానిక నరసరావుపేట రోడ్‌లోని విడదల రజిని నివాసం నుంచి ఈ ర్యాలీ ప్రారంభమై పట్టణ ప్రధాన వీధుల గుండా సాగి తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి రజిని చిలకలూరిపేట తహసీల్దార్ హుస్సేన్‌కు వినతిపత్రం అందచేశారు. ర్యాలీ సందర్భంగా రజిని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినా ఇంత వరకు హామీ ఇచ్చిన పథకాలు అమలు చేయలేదని అన్నారు. వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



విడదల రజిని ఆధ్వర్యంలో జరిగిన వెన్నుపోటు దినం ర్యాలీ, తహసీల్దార్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండలో...

వినుకొండ టౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) ఎన్డీఏ కూటమి పాలనకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పిలుపు మేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో బుధవారం వెన్నుపోటు దినం కార్యక్రమం చేపట్టారు. బొల్లా బ్రహ్మనాయుడు ఇంటి నుంచి 11 గంటలకు కార్యకర్తలతో ప్రారంభమైన ర్యాలీ జూనియర్ కాలేజీ వద్దకు చేరుకోవడంతో పోలీసులు పెద్ద సంఖ్యలో చేరుకుని ర్యాలీకి మైక్ పర్మిషన్ లేదంటూ మైక్‌ను తొలగించడంతో కార్యకర్తలు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బొల్లా తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 1.30 వేల మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత నారా చంద్రబాబుకే దక్కిందని ఆవేశంతో చెప్పడంతో కార్యకర్తలు, నాయకులు ఒక్కసారిగా చప్పట్లు, కేకలు వేశారు. వెంటనే తేరుకొని చంద్రబాబుపై విమర్శలు కురిపించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులపైన, పోలీసులపైన పలు విమర్శలు చేశారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి తహసీల్దార్ సురేష్ నాయక్‌కు వినతిపత్రం అందచేశారు.

లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

● అదనపు సీనియర్ సివిల్ న్యాయాధికారి లావణ్య

నరసరావుపేట లీగల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జూలై 5వ తేదీన నరసరావుపేట న్యాయస్థాన భవనాల్లో స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు అదనపు సీనియర్ సివిల్ న్యాయ అధికారి ఎన్ లావణ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె న్యాయవాద సంఘ కార్యాలయంలో న్యాయవాద సంఘ సభ్యులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించడానికి కక్షిదారులకు తగు సూచనలు చేసి సహకరించవలసిందిగా న్యాయవాదులను కోరారు. న్యాయవాదులు సానుకూలంగా స్పందించారు. న్యాయవాదులకు న్యాయాధికారి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాద సంఘ అధ్యక్షుడు గన్నెవెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు నాగరాజు కార్యవర్గ సభ్యులు పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయాధికారి లావణ్య

సచివాలయాల చుట్టూ జనం ప్రదక్షిణలు

● సమయపాలన ప్రకారం తెరుచుకోని తలుపులు

● డిజిటల్ అసిస్టెంట్లు లేక ఇక్కట్లు

ఈపూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన సచివాలయాలలో ఉద్యోగులు సరిపడ లేకపోవడంతో ప్రజలకు పెద్ద సమస్యగా ఉంది. దీంతో పలు పనుల కోసం సచివాలయాల చుట్టూ జనం ప్రదక్షిణలు చేస్తున్నారు. మండలంలోని బొమ్మరాజుపల్లి సచివాలయం మంగళవారం తెరుచుకోలేదు. కార్యాలయానికి అధికారులు ఎవరూ రాకపోవడంతో తలుపులకు వేసిన తాళాలు తీయకపోవడంతో వివిధ పనులు కోసం సచివాలయానికి వచ్చిన ప్రజలు నిరుత్సాహంగా వెనుతిరిగి వెళ్ళిపోయారు. సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సెక్రటరీ సెలవులో ఉన్నారు. దాంతో పనులకోసం వచ్చిన ప్రజలకు ఏపని కాకపోవడంతో సుమారు పది కి.మీ దూరంలో ఉన్నఈపూరు సచివాలయానికి వెళ్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకోసం విద్యార్థులు, పంట రుణాలు తీసుకోవాలంటే 1బీ, అడంగులు కోసం అన్నదాతలు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం రేషన్ కార్డుల కోసం ప్రజలు సచివాలయం చుట్టూ తిరుగుచున్నారు.

6 సచివాలయాలకు డిజటల్ అసిస్టెంట్లు లేరు..

మండలంలో 12 సచివాలయాలు ఉన్నాయి. అందులు ఆరు సచివాలయాలలో డిజిటల్ అసిస్టెంట్లు లేరు. ముప్పాళ్ళ రెండు సచివాలయాలు, చిట్టాపురం, అగ్నిగుండాల, ఇనుమెళ్ల, బొమ్మరాజుపల్లిలలో డిజిటల్ అసిస్టెంట్లు లేరు. దాంతో ఆ సచివాలయాల పరిధిలో ప్రజలకు ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలు సరిగా చేరడంలేదు. గతంలో పనిచేసిన అధికారులు తరచూ సచివాలయాలను విజిట్ చేస్తుంటారు. ప్రస్తుతం ఉన్న అధికారులు మండలంలోని కార్యాలయాలకే పరిమితమవుతున్నారే విమర్శలు విన్పిస్తున్నాయి. బొమ్మరాజుపల్లిలో సచివాలయం తెరవకపోవడంపై ఎంపీడీవో ప్రభాకర్ మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు గ్రామస్థులు ఫోన్‌చేసి చెప్పారు. కలెక్టర్ కార్యాలయంలో సమావేశంలో ఉండటంతో ఆఫీసును తెరవలేదని చెప్పారు. కానీ సచివాలయంను తెరచి ఉంచాలని అందుకు కారకులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

పెట్రోల్ లీకై మోటారు సైకిల్ దగ్ధం

నూజెండ్ల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): పెట్రోల్ లీకై ద్విచక్ర వాహనం దగ్ధమైన సంఘటన మండలంలోని చింతలచెరువు పోలేరమ్మ దేవాలయం సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొండలరాయునిపాలెం గ్రామానికి చెందిన కోనంకి సుబ్బారావు తన భార్యతో కలసి ప్రకాశం జిల్లా దర్శిలో బంధువుల వివాహానికి వెళ్లి వస్తూ కురిచేడులోని పెట్రోల్ బంకులో పెట్రోలు పోయించుకున్నాడు. మార్గ మధ్యంలో ఇంజన్ ప్లగ్ వద్ద నుంచి పొగలు వస్తుండటం గమనించి బడిని ఆపి భార్య, భర్తలు పక్కకు వెళ్లారు. అనంతరం మోటారు సైకిల్ దగ్ధమైంది. ఇంజన్ మీద పెట్రోల్ పడటం ద్వారానే మంటలు వ్యాపించి ఉంటాయని బాధితుడు తెలిపాడు.



దగ్ధమవుతున్న ద్విచక్ర వాహనం



శావల్యాపురంలో పుస్తకాలను పరిశీలిస్తున్న రాష్ట్ర నోడల్ అధికారి గీత

విద్యామిత్ర కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

● రాష్ట్ర నోడల్ అధికారి గీత

శావల్యాపురం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రభుత్వం అందించే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను సద్వినియోగం చేసుకొని విద్యార్థులంతా మంచి విద్యను అభ్యసించాలని నోడల్ అధికారి గీత అన్నారు. శావల్యాపురం జడ్పీ పాఠశాలలో భద్రపరిచిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను రాష్ట్ర బృందం సభ్యులు బుధవారం పరిశీలించారు. పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, బ్యాగులు, బెల్టులు, డిక్షనరీల నాణ్యతను, వాటిని భద్రపరచిన విధానాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యామిత్ర కిట్లను పాఠశాలలకు చేరవేసి ఈ నెల 12న పాఠశాలలు తెరవగానే విద్యార్థులందరికీ అందించాలన్నారు. ప్రభుత్వం పంపించిన కిట్లలో ఏవైనా తరుగు ఉంటే వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. వర్షాలు పడుతున్నందున పుస్తకాలు తడవకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. నోడల్ అధికారి గీత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం విద్యామిత్ర కిట్లు, మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందిస్తుందన్నారు. శావల్యాపురం మండలంలోని 46 ప్రభుత్వ పాఠశాలలకు 2243 బ్యాగులు, 1578 బెల్టులు, 12,834 నోటు పుస్తకాలు, 10,654 పాఠ్యపుస్తకాలు, 175 ఆక్స్‌ఫోర్డ్ డిక్షనరీలు, 198 పిక్టోరియల్ డిక్షనరీలను ప్రభుత్వం అందజేసిందన్నారు. 2243జతల యూనిఫాం, 2334 జతల బూట్లు, 4668 జతల సాక్సులు రావాల్సి ఉందని, త్వరలో అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశీలకురాలు వనజ, జిల్లా సీఎంవో పద్మారావు, డేటాఎంట్రీఆపరేటర్ శ్రీహరి, సీఆర్పీలు శివప్రసాద్, శ్రీనివాసరావు, ఏడుకొండలు, టీచర్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

రొంపిచర్లలో పరిశీలన

రొంపిచర్ల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలో త్వరిత గతిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను పంపిణీ చేయాలని స్కూల్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి గీత బుధవారం తెలిపారు. మండల కేంద్ర మైన రొంపిచర్ల జడ్పీ పాఠశాలలో గల కిట్లను పరిశీలించారు. ఈ నెల 7వ తేదీ నుంచి పంపిణీ చేయాలన్నారు. ఇప్పటికే పలు మండలాల్లో పుస్తకాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఆమె వెంట పల్నాడు జిల్లా ఎస్ఎస్ఏ కో-ఆర్డినేటర్ వనజ, సెక్టోరియల్ అధికారి పద్మారావు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

యడ్లపాడు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): యడ్లపాడు మండలం తిమ్మాపురం ఎస్సీ కాలనీలో క్యాన్సర్ వ్యాధిపై బుధవారం అవగాహన సదస్సు జరిగింది. నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈ సదస్సులో క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, క్యాన్సర్ వచ్చేందుకు గల కారణాలు, నివారణ మార్గాలు, వైద్య పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షురాలు సువర్ణకుమారి మాట్లాడుతూ ప్రపంచ మరణాల్లో క్యాన్సర్ రెండో ప్రధాన మరణం కారణంగా నిలుస్తోందన్నారు. ప్రతి సంవత్సరం 10మిలియన్ల మంది క్యాన్సర్ కారణంగా చనిపోతున్నారని, ముందస్తు స్క్రీనింగ్, తగిన చికిత్స ద్వారా మూడింట ఒక వంతు మరణాలను అరికట్టేందుకు అవకాశముందన్నారు. క్యాన్సర్ ఎక్కువగా శ్వాసకోశాలు, ఊపిరితిత్తులు, రొమ్ము, గర్భాశయం, చర్మం, జీర్ణకోశం తదితర అవయవాలపై ఎక్కువగా ప్రభావం చూపుతుందన్నారు. దీర్ఘకాలం తగ్గని కురుపులు, పుండ్లు, పుట్టుమచ్చలలో మార్పులు, పొడిదగ్గు, అజీర్ణం, అజ్ఞాత రక్తస్రావం క్యాన్సర్ లక్షణాలుగా గుర్తించాలన్నారు. పొగతాగడం, నమలడం, మద్యం సేవించడం, గుట్కాలు క్యాన్సర్‌కు కారణమవుతాయన్నారు. మెమోగ్రఫీ, అల్ట్రాసౌండ్, బయాప్సీ వంటి పరీక్షలతో ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించేందుకు ఉపయోగపడతాయని వివరించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ప్రసాదరావు, డీఈవో ఎం సాంప్రనీత్, ఏఎన్ఎంలు నాగమణి, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఈద్గా వద్ద పారిశుధ్య పనులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఈద్గా వద్ద పారిశుధ్య పనులు

వినుకొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 7 తేదీన జరిగే బక్రీద్ పండుగ పురస్కరించుకుని జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ నమాజ్ కుంట సమీపంలోని ఈద్గా వద్ద, రెండు రోజులుగా పారిశుధ్యం పనులు చేపట్టారు. నమాజ్‌కు వచ్చే ముస్లిం సోదరులకు ఎటువంటి ఆటకం లేకుండా డోజర్ల సాయంతో ఈద్గా ప్రదేశాన్ని చదునుచేసి, బ్లీచింగ్ చల్లించి, మౌలిక వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్, సిబ్బంది పాల్గొన్నారు.

50శాతం రాయితీపై పిల్లిపెసర విత్తనాల పంపిణీ

శావల్యాపురం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులు పొలాల్లో చల్లుకొనేందుకు పిల్లిపెసర విత్తనాలు ప్రభుత్వం 50శాతం రాయితీపై అందిస్తుందని, అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారి రామినేని రామారావు అన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 11 రైతుసేవా కేంద్రాలకు ప్రభుత్వం 62 క్వింటాళ్ళు పిల్లిపెసర విత్తనాలు అందజేసిందని, శావల్యాపురంలో 2 క్వింటాళ్ళు, మిగిలిన 10 రైతు సేవా కేంద్రాల్లో 6 క్వింటాళ్ళు చొప్పున నిల్వ ఉన్నాయన్నారు. ప్రభుత్వం పంపిన విత్తనాలు అయిపోతే రైతుల అవసరాన్ని బట్టి మరలా తెప్పించడం జరుగుతుందన్నారు. 8 కేజీల పిలిపెసర విత్తనాలు సంచి పూర్తిధర రూ.1440 ఉండగా 50శాతం రాయితీపోను రూ.720లకు ప్రభుత్వం రైతులకు అందిస్తుందన్నారు. రైతులు వారి పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో వీఏఏలను సంప్రదించి వెంటనే పిల్లిపెసర విత్తనాలను తీసుకోవచ్చన్నారు.

రాయితీపై పిల్లిపెసర విత్తనాలు

ఈపూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రైతు సేవా కేంద్రాల ద్వారా రాయితీపై పిల్లిపెసర విత్తనాలు అందజేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఆర్ రామారావు బుధవారం తెలిపారు. రైతు సేవా కేంద్రాల నుంచి అవసరమైన రైతులు తీసుకోవచ్చునన్నారు.